

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No H/HD 221—Licenced to Post without Prepayment — హైదరాబాదు — గురువారం — 21-10-82 — సంపుటం: 69 — సంచిక: 198 — పుటలు: 8 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION

తుపాన్ తాకిడికి 26 మంది మృతి

హైదరాబాదు, అక్టోబరు 20:

సోమవారం రాత్రి ఉత్తర ఆంధ్ర కోస్తా తుపాను తాకిడికి గురైన వరితంగా శనివారం 26 మంది మరణించినట్లు బుధవారం సాయంత్రం ఇక్కడి రాష్ట్ర సచివాలయానికి అందిన తాజా సమాచారం తెల్పుతున్నది.

ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ నదిని దాటుతున్న ఒక బస్సుపడిన 19వ తేదీ రాత్రి తుపాను గాలులు, భారీవర్షానికి మునిగిపోగా 8 మందికాగా తెలియరాలేదని బుధవారం ఇక్కడకు అందిన అధికార సమాచారంనల్ల తెలుస్తోంది.

నదిన సమీపంలోనుండి 20 మంది కిమ్మయపాలెం మండి అద్దంకి వెడుతుండగా నదిలో నదిదాటుచుండగా నదిలో నదిమునిగిపోయింది. 16 మంది సురక్షితంగా గట్టుకు చేరుకున్నారు. 8 మంది జాడతెలియలేదు. ఈ తగళ్ళ బృందాలు ఎటి సిబారు ప్రాంతంలో గాలిస్తున్నారు.

నిన్నటివర్షానికి తిరువూరు జిల్లా చెట్లమల్లాపురంలో ఇల్లుకూలి 3, 11 ఏండ్ల ఇద్దరు పిల్లలు మృతిచెందినట్లు అధికార ప్రతినిధి ఒకరు సచివాలయములో విలేఖరులతో చెప్పారు. ఈ సంఘటనలో మరో నలుగురు గాయపడ్డారు.

మంగళవారం భారీ వర్షానికి తెనాలి తాలూకా నందూరులో కొండకూలి ఒక వ్యక్తి మృతి చెందాడు.

గుంటూరుజిల్లా పెదకూరపాడు తాలూకా జలాలపురంలో మంగళవారం పిడుగుపాటుకు ఇద్దరు వ్యక్తులు మరణించారు. పిడుగుపాటుకు ఒక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మరో నలుగురు విద్యార్థులు స్వల్ప గాయాలు కోల్పోయారు.

నెల్లూరు పరిస్థితి

నెల్లూరు జిల్లాలో తుపానువల్ల మృతి చెందినవారిసంఖ్య 13కు పెరిగింది, మరో ముగ్గురు గాయపడినట్లు బుధవారం సాయంత్రం ఇక్కడకు అందిన అధికార సమాచారం వల్ల తెలిసింది జిల్లాలో 37,600 ఇళ్లు కూలి పోయినట్లు అధికార అంచనాలు తెలియజేశాయి

నెల్లూరుజిల్లాలో తుపాను బలంగా 310 ఎకరాలు, 500 కొబ్బరి, 100 గొర్రెలు మరణించాయని, 37,609 ఇళ్లు పాడయ్యాయని ఇప్పటికి అందిన సమాచారం తెల్పుతున్నది. 14 ప్రభుత్వ భవనాలు పాడయినట్లు, 14 ఇరిగేషన్ చెరువులకు గండి పడిందని అధికార ప్రతినిధి తెల్పారు

నెల్లూరు జిల్లాలో 8 వేల ఎకరాల లో ఎరువులు, విమ్మలు పంటలు, పరిశ్రమ పంట నష్టపోయినట్లు అంచనా వేయబడ్డాయి. విమ్మలు పంటలు లో ఎరువులు, పరిశ్రమ పంట నష్టపోయినట్లు అంచనా వేయబడ్డాయి. అంతేకాకుండా ఆ జిల్లాలో దాదాపు 2 వేల విద్యుత్ నిర్మాణాలు పాడయ్యాయని వాయుడు పేటలో ఒక విద్యుత్ సబ్ స్టేషన్ బాగా దెబ్బతిన్నదని అధికార ప్రతినిధి తెల్పారు.

తుపాను దెబ్బతిన్న వనితాలూకాలో సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ తాలూకా మూడూరుపేట, వాకాడు, నాయుడుపేట, గూడూరు, రాపూర్, రాపూరు, పెంటగిరి, ఆత్మకూరు, ఉల్లూరు, ఇందుకూరుపేట తాలూకాలు.

ఈ తాలూకాలలో 500 ఇళ్ళు పైగా కిమ్మం పడిపోయాయి. ఇళ్లు పాడైనవారికి ఎక్స్ గ్రేషియా క్రింద రూ. 40 లక్షలు పంపిణీ చేశారు. వరి మండి సీ.ఆర్.ఐ.పి.ఎస్. ఆధీనంలోను సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. మొత్తం 40 బృందాలు పని చేస్తున్నాయి. తుపాను బాధితులకు సహాయం చేయడానికి ఇక్కడ మండి భారత రెడ్ క్రాస్ సంస్థ బృందం బయలుదేరి వెళ్ళింది.

నెల్లూరుజిల్లాలోని నెలూరు గూడూరు, ఇందుకూడుపేట, మూడూరుపేట, కోవూరుతాలూకాలలోపాటు వాయుడుపేట తాలూకాకూడా తుఫాన్‌వల్ల తీవ్రంగా దెబ్బతిన్నట్లు అధికార ప్రతినిధి చెప్పారు. ఈ తాలూకాలకు నమోదరంగాన్న పెంటగిరి, పొదలకూరు, రాపూరు, ఆత్మకూరు తాలూకాలు కూడా తుఫాన్ విధ్వంసానికి కొంతవరకు గురి అయ్యాయి.

మొత్తం 300 గ్రామాల్లో 50 వేల ఇళ్ళు తుఫానువల్ల దెబ్బ తిన్నాయి. మంగళవారం నెల్లూరు జిల్లాకు 43 లారీల ఆహార ధాన్యాలను ప్రభుత్వం పంపింది. బుధవారం మరో 35 లారీల అహారధాన్యాలు పరవరా చేశారు.

తుఫాన్ విధ్వంసానికి గురయినవారికి ఇంతవరకు 30 లక్షల రూపాయల నగదు సహాయం అందజేశారు.

నెలూరు జిల్లాలో మూడూరుపేట, వాకాడులలోని విద్యుత్ విద్యుత్ లైన్లకు శక్తి వంతమైన రాడార్ల సహాయంతో ముందుగానే తుఫానువచ్చే విషయాలను తెలుసుకొని అకాశవాణిద్వారా తుఫాన్ గురించి ప్రజలకు తెలియజెయటంతో పాటు సకాలంలో అన్ని చర్యలు తీసుకొనుట జరిగిందని మంత్రి తెలిపారు.

దేశంలో ఉపగ్రహాలను తయారు చేయటం జరుగుతోందని, భవిష్యత్తులో వాటి సహాయాన్ని కూడా తీసుకోవటం జరుగుతుందని శ్రీ బాలేశ్వర్ రాం తెలిపారు.

తుఫాను బాధితులకు అవసరమైన సహాయం అందటానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

సోమవారంనాడు వచ్చిన తుఫానువల్ల తలెత్తిన నష్టం రూ. 3 కోట్లకుపైగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ జనార్దనరెడ్డి తెల్పారు.

ఆదివారం హైదరాబాద్‌లో వాయుడుపేట, ఒంగోలు, నెల్లూరు జిల్లాలకు సంబంధించిన అధికారులతో సమావేశమై, సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి రాష్ట్రప్రభుత్వం సీనియర్ అధికారి ఒకరు ఆక్కడ మకాం చేస్తున్నట్లు చెప్పారు.

గూడూరు, నూజిల్లాపేట వంటి తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలకు మరో 12 సహాయబృందాలు వచ్చిచేరాయని, ఢిల్లీనుండి అన్నదే ఒక కేంద్రసహాయక బృందం వచ్చిందని ఆయన చెప్పారు.

నూజిల్లాపేట, వాకాడులలో మినహా తుఫాను దెబ్బతిన్న మిగతా ప్రాంతాలలో విద్యుత్ సప్లయి పునరుద్ధరించబడినట్లు మంత్రి తెల్పారు.

నూజిల్లాపేట, వాకాడు తాలూకాలు తుఫానువల్ల బాగా దెబ్బతిన్నట్లు రెవిన్యూమంత్రి శ్రీ ఎ. మదన్ మోహన్ నిన్న సాయంత్రం నెల్లూరులో మాట్లాడుతూ చెప్పారు.

వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. జనార్దనరెడ్డి రెవిన్యూ మంత్రితో కలిసి నూజిల్లాపేట వాకాడు, గూడూరులను సందర్శించారు. తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలను విమానం ద్వారా పరిశీలించారు.

విమ్మ, కొబ్బరి తోటలు, జీడి మామిడితోటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని శ్రీ జనార్దనరెడ్డి తెల్పారు.

రెవిన్యూ, వ్యవసాయ మంత్రులు జిల్లా కలెక్టరు కుమారి కె. మహాలక్ష్మి తదితర అధికారులతో సహాయ కార్యక్రమాలగురించి చర్చించారు. అధికార బృందాలు తిరిగి వచ్చాక మాత్రమే నష్టాలకి, పంటలకు ఎంత నష్టం కలిగిందో అంచనా వేయగలమని శ్రీ మదన్ మోహన్ తెల్పారు.

తుఫాను బాధితులకు అవసరమైన సహాయం అందటానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

★ తెలుగు అకాడమీకి ప్రచురణలు చేత కాగితాలా?

భద్రాచలం, అక్టోబరు 20:

రాష్ట్రంలో ఒకప్రక్క పాఠ్య పుస్తకాల కొరత తీవ్రంగా ఉంటే మరొకవైపు భద్రాచలం పేపర్ బోర్డుకు కాగితపుగుజ్జు తయారు చేయడానికై ఇంబర్మీడియట్ పాఠ్య పుస్తకాలనుసహా హైదరాబాద్‌లోని రాష్ట్ర పరిశీలకుడు తెలుగు అకాడమీకి చెందిన కొత్త పుస్తకాలు వేలాది సంఖ్యలో చిలుకాగితాల క్రింద చేరిపట్లు నేడిక్కడ వెల్లడైంది.

చిలుకాగితాల క్రింద పెద్దఎత్తున పాఠ్యపుస్తకాలు దాచిపెంచడం పేపర్ బోర్డు కార్మికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ, దీనిపై సమగ్రవివరణ జరిగితే తప్ప నిజాలు వెలికిరావని అన్నారు

ఇంతేకాక ఇంగ్లీషులోకి అనువదించిన ఖురాన్ ఇతర విలువైన ముస్లిం సాహిత్యానికి చెందిన వందలాది పుస్తకాలు కూడా పేస్ట్‌పేపర్ కింద వచ్చాయి

కొంతమంది ఖురాన్ తదితర మత పరమైన సాహిత్యాన్ని కాగితపు గుజ్జు క్రింద మార్చి ప్రయోజనకరంగా అంగడాలకిగాను ఆ పుస్తకాలను కొనడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

(హి. వ.)

★ నేను "ఆంధ్రకేసరి"ని కాదు

హైదరాబాద్, అక్టోబర్ 20:

ముఖ్యమంత్రి పదవీస్వీకారం సందర్భంగా శ్రీ కె విజయభాస్కర్ రెడ్డికి కృష్ణాజిల్లా పిన్నవ్వపేట గ్రామంలోని ముఖ్యమంత్రి అభిమానులలో ఒకరు అభినందన సందేశంపంపుతూ, అమిత ఉత్సాహంతో "ఆంధ్రకేసరి" విజయ భాస్కర్ రెడ్డి అని సంబోధించారు.

ముఖ్యమంత్రి తమకు వచ్చిన సందేశాలను చూస్తూ, వీరవాసరం వ్యక్తి పంపిన లేఖకు సమాధానం యిచ్చారు. "మీరు నన్ను ఆంధ్రకేసరిగా" సంబోధించవద్దని కోరుచున్నాను. స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు గారిని తప్ప మరెవ్వరిని ఆంధ్రకేసరిగా పేర్కొనకూడదు" అని ముఖ్యమంత్రి తన సమాధానంలో పేర్కొన్నారు.

★ దేశంలోనే 'పేస్‌మేకర్' తయారీ

హృదయ స్పందనను అదుపు చేసే విద్యుత్ పరికరం "పేస్‌మేకర్" వచ్చే ఏడాది నుంచి భారతదేశంలోనే తయారవుతుంది, ప్రసుతం దీనిని దిగుమతి చేసుకుంటున్నారు. ఇందుకు సుమారు రు 16 వేలు ఖర్చవుతున్నది.

బొంబాయిలో జరుగుతున్న అంతర్జాతీయ హృద్రోగ నిపుణుల సమావేశానికి హాజరైన ఆస్ట్రేలియా వైద్యుడు శ్రీ జి. స్లామన్ విలేకరులతో మాటాడుతూ భారతదేశంలో నేకూర్చినపుడు పేస్‌మేకర్ ధర రు. 8 వేలకు తగ్గుతుందని చెప్పారు. "పేస్‌మేకర్" తయారుచేసే భారత సంస్థకు ఆయన సలహాదారుగా వున్నారు.

పెద ఆస్పత్రులలో హృద్రోగులకు పేస్‌మేకర్లు అవసరమున్న భారతీయ హృద్రోగ నిపుణులు ఈ పరికరాన్ని పెద్దగా వినియోగించడంలేదని శ్రీ సామన్ అన్నాడు. ఆర్థిక వెచ్చులు భారతదేశంలో దీనిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారని ఆయన వివరించాడు

గుండెజబ్బుపడ్డ వ్యక్తి శరీరంలో అమర్చే ఈ పేస్‌మేకర్ అత్యంత సమర్థ వంతంగా పని చేస్తుంది. ఆ తర్వాత అలోగి ఏవవయినా చేయవచ్చు బాక్సింగ్ చేయవచ్చు. కొండ కెక్కవచ్చు ఏదేళ్ళ కొకసారి దీనిని మార్చ వలసి వుంటుంది.



తుపాను బాధితులకు కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 20:

తుఫానుకు గురైన ప్రాంతాలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయం చేస్తుందని కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ బాలేశ్వర్ రాం లోక్‌సభలో తెలియజేశారు.

తుఫానుకు గురైన ప్రజల కొరకు చేపట్టే సహాయ కార్యక్రమాలకు చేయూతనిస్తామని ప్రతి సహాయం చేస్తామని ఆయన తెలిపారు,

శ్రీ హరికేష్ బహదూర్, ఇతర సభ్యుల సావధాన తీర్మానానికి సమాధానం ఇస్తూ తుఫాను వచ్చిన ప్రాంతాలలో సంభవించిన నష్టాలను అంచనా వేయటం జరుగుతోందని మంత్రి తెలిపారు.

ఇప్పటి—1 ఎ తుఫానుకు సంబంధించి ముందుగానే సమాచారాన్ని పంపుతూ వచ్చిందని, అది పని చేయడం నిలిచి పోయిన తరువాతకూడా శక్తి వంతమైన రాడార్ల సహాయంతో ముందుగానే తుఫానువచ్చే విషయాలను తెలుసుకొని ఆకాశవాణిద్వారా తుఫాన్ గురించి ప్రజలకు తెలియజెయటంతో పాటు సకాలంలో అన్ని చర్యలు తీసుకొనుట జరిగిందని మంత్రి తెలిపారు.

దేశంలో ఉపగ్రహాలను తయారు చేయటం జరుగుతోందని, భవిష్యత్తులో వాటి సహాయాన్ని కూడా తీసుకోవటం జరుగుతుందని శ్రీ బాలేశ్వర్ రాం తెలిపారు.

అకాలీల కొత్త కార్యక్రమం

అమృత్‌సర్, అక్టోబరు 20:

అకాలీ మోర్చా కొనసాగుతుందని, తమ "ధర్మయుద్ధం"లో కొత్త కార్యక్రమాన్ని నవంబరు 4 వ తేదీన ప్రకటిస్తామని అకాలీ పార్టీ అధ్యక్షుడు సంత్ హర్‌చంద్‌సింగ్ లోంగేవాల్ తెలియజేశారు.

పాంథిక్ కార్య కర్తలు నవంబరు వాయిగన తేదీకి అమృత్‌సర్ చేరితే వారికి కొత్త కార్యక్రమం తెలియ చేస్తామని చెప్పారు, పార్టీ అధిష్ఠాన వర్గం గత రాత్రి సమావేశం జరిపిన అనంతరం ఆయన నేడు విలేకరుల తాదితి కలిసి ఈ సంగతి వివరించారు.

అయితే తమ మత, రాజకీయ సంబంధమైన కొన్నిలక్ష్యాలు సిద్ధతగా ఉద్దేశించిన కొత్త కార్యక్రమం వివరాలను బయటపెట్టడానికి ఆయన నిరాకరించారు. కొత్త కార్యక్రమం గురించి మామనస్సులలో సందేహం లేదని మాత్రమే చెప్పగలమని, రాజ్యాంగానికి లోబడి అది శాంతంగానే కొనసాగుతుందని ఆయన అన్నారు.

నేటి ప్రకటన కేంద్రానికి, పంజాబ్ ప్రభుత్వానికి "అల్టిమేటం"గా భావించవచ్చునా అని ప్రశ్నించగా, పాంథిక్ కార్యకర్తలకు కొత్త కార్యక్రమానికి తయారుచేయడానికి పార్టీ అధిష్ఠానవర్గం వ్యవధినిచ్చిందని అన్నారు.

పార్టీ కార్యకర్తలు నవంబరు 4వ తేదీవరకు ప్రదర్శనలు జరిపి ఆరెస్టు అవుతూనే ఉంటారని చెప్పారు.

కొత్త కార్యక్రమంలో "అమృత్‌సర్ బంద్" మూక ఉమ్మడిగా అపెక్షించకపోవడం భాగంగా ఉండగలదని పార్టీ వర్గాలు తెలియచేశాయి.

అర్థశాస్త్రంలో అమెరికన్ ప్రొఫెసర్‌కు నోబెల్ బహుమతి

స్టాక్‌హోం, అక్టోబర్ 20

చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన అమెరికన్ ప్రొఫెసర్ జార్జి స్టిగ్లర్‌కు అర్థశాస్త్రంలో 1982వ సంవత్సరపు నోబెల్ బహుమతి లభించింది. రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ యీ విషయాన్ని ప్రకటించింది. డాక్టర్ స్టిగ్లర్ వయస్సు 71 సంవత్సరాలు,

కలైడోస్కోప్

ఆయన సర్వంతర్యామి-ఏ పార్టీ గ్రూపులో నైనా కనిపిస్తాడు!

70 సీట్లకు సి.పి.ఐ. పోటీ

హైదరాబాదు, అక్టోబరు 20:

రాష్ట్ర శాసన సభకు జరగనున్న ఎన్నికలలో 60 నుంచి 70 స్థానాలకు పోటీ చేయాలని కమ్యూనిస్టు పార్టీ నిశ్చయించింది.

పార్టీ రాష్ట్రమండలి నాలుగురోజుల పాటు సమావేశమై పార్టీకి జరిపిన అందజేసిన ఈ నియోజక వర్గాలను ఎంపిక చేసిందని రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నిరంజనాచారి విలేకరులకు బుధవారం తెలియచేశారు.

రాష్ట్రంలో అధికారంలో కొనసాగేందుకు నైతిక, రాజకీయ హక్కులను కాంగ్రెస్ (ఐ) కోల్పోయిందని, ఏ ప్రతిపక్షం తమగా కాంగ్రెస్ (ఐ) ని ఎన్నికలలో ఓడించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల బలం కలిగి లేదని పార్టీ రాష్ట్ర మండలి అభిప్రాయపడిందని ఆయన చెప్పారు. కమ్యూనిజం, పేద, ప్రజాస్వామ్య, లౌకిక పక్షాలు ఎన్నికల అవగాహనకు రావడం అవసరమని పేర్కొన్నది.

అకాలీ నాయకులకు ప్రధాని సందేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 20:

ప్రధాని దూతగా వ్యవహరిస్తున్న నర్దారు స్వరణ్ సింగ్ బుధవారం ఇక్కడినుండి జలంధర్‌కు బయలుదేరి వెళ్లారు. అక్కడి నుండి ఆయన అమృత్‌సర్ వెళ్లి అకాలీ నాయకులతో తరిగి చర్చలు జరుపుతారు.

శ్రీ స్వరణ్ సింగ్ రెండు రోజుల క్రితం శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకున్నారు. ఆయన అకాలీ నాయకులకు ఒక సందేశాన్ని తీసుకువెళ్తున్నట్లు తెలుస్తున్నది

కొందరు ప్రతిపక్ష నాయకులు కూడా కేంద్రంతో తిరిగి చర్చలు జరిపేట్లు అకాలీలను ఒప్పించేందుకు అమృత్‌సర్ సందర్శించక వచ్చును. జనతా పార్టీ అధ్యక్షుడు 23 న అమృత్‌సర్ వెళ్తున్నారు

మోసగాని అరెస్టు

హైదరాబాదు, అక్టోబర్ 20:

తాను శ్రీలంకకు చెందిన వ్యాపారి నని బొంబాయి, మద్రాసు, కలకత్తా హైదరాబాదులలో 20 మంది వారి గ్రామిక పత్రికలను మోసగించిన ఒక మోసగాడిని నగర పోలీసులు అరెస్టు చేశారు.

కొలంబోలో స్థిరపడిన భారతీయుడు, ఈ వ్యక్తి గత ఆదివారం నాడు ఇక్కడ ఒక పోస్ట్ హోటల్‌లో దిగాడు. శ్రీలంకలో ని ఒక బూటకపు కంపెనీనుండి రూ.120 విలువచేసే సైకిళ్లు జర్మనీనుండి దిగుమతి చేయడానికి గాను అతడు రూ 3 లక్షల మేరకు ఆర్డర్‌లను బుక్ చేశాడు. అంతకు ముందు అతడు ఇక్కడ ఒక సంస్థనుండి రూ.8 వేలు వసూలుచేశాడు.

అతడు ఒక వ్యాపార సంస్థకు రూ. 25 వేలు విలువ చేసే వంట్ పెట్టె సరుకుకి ఆర్డర్ బుక్ చేశాక రూ.8 వేల ముఖం అడిగాడు. అప్పుడు ఆ పారిశ్రామికవేత్తకు అనుమానం వేసి పోలీసులకు తెలియజేశాడు.

ఈ మోసగానిపట్ల నేరాన్ని నిరూపించే కొన్ని పత్రాలు కూడా దొరికాయి.

బొంబాయి, అక్టోబరు 20

మాజీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ.ఆర్. అంతులేపై వచ్చిన అవినీతి ఆరోపణలను విచారిస్తున్న ప్రత్యేక న్యాయమూర్తి శ్రీ వి ఎస్. బుట్టా ఈ కేసు విచారణ జరిపే అధికారం ప్రత్యేక న్యాయమూర్తికి లేదనూ శ్రీ అంతులే పెట్టుకున్న దరఖాస్తును కొట్టివేశారు.

1971 లో చైనా ఆయుధాలతోనే భారత్‌పై పాకిస్తాన్ యుద్ధం

పీకింగ్, అక్టోబరు 20:

1971 లో భారత్ పాకిస్తాన్‌ల మధ్య జరిగిన యుద్ధంలో తమ దేశం ముఖ్యంగా చైనా సమకూర్చిన ఆయుధాలను ఉపయోగించినట్లు పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జియా ఉల్‌హక్ తెలియజేశారు.

ఆయన ఇక్కడి అమెరికన్ వార్తా సంస్థ కిచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని తెల్పారు. చైనా ఇచ్చిన ఆయుధాలు అమ్యూనిషన్‌వి, చైనా అందుకు ఒక పైసా కూడా అడగలేదని ఆయన చెప్పారు. 1977 78 ముందు చైనీయులు ఎప్పుడూ ఆయుధసామగ్రి అమ్మలేదని తెల్పారు.

1965 లో భారత్ - పాకిస్తాన్ యుద్ధం తర్వాత 1977—78 ముందు పాకిస్తాన్ పట్ల చైనా చూపించినంత దయను, దాతృత్వాన్ని ప్రపంచంలో ఏ దేశమూ చూపించలేదని ఆయన చెప్పారు.

చైనా ఎంతో కష్టంమీద ఆయుధాలు ఉన్నతిస్థాయి అభివృద్ధిమాత్రం తీసుకొనడానికి ఒప్పుకున్నదని తెల్పారు. చైనా పాకిస్తాన్ తన కాళ్ళపై తాను నిలబడేలా చేసేందుకు పూర్తిగా చైనా సహాయంతో పాకిస్తాన్ భారీయంత్రాల పాక్షరీని నెలకొల్పిందని శ్రీ జియా తెలియజేశారు.

చైనా నిర్మించిన ఎఫ్-6 విమానాల పాకిస్తాన్‌లో ఉన్నదని కూడా ఆయన తెల్పారు.

కాశ్మీర్ సమస్యపట్ల చైనా వైఖరిలో తేడా కనబడుతున్నదనే వాదాన్ని ఆయన త్రోసిపుచ్చారు. కాశ్మీర్ సమస్యపై తాను సమితి తీర్మానాన్ని సమర్థిస్తున్నట్లు చైనా ఎప్పుడూ చెబుతూ వస్తున్నదని. కాశ్మీర్ సమస్యపై చైనా తనవైఖరి ఎప్పుడూ మార్చుకోలేదని ఆయన చెప్పారు

జనరల్ జియా చైనాయాత్రకుపూర్వ జరిగినపర్యటనలో కాశ్మీర్‌సమస్య ప్రస్తావనకు రాలేదని పాకిస్తాన్ విలేకరులు తెల్పారు.

బీహారు ప్రెస్ బిల్లు: సాల్వే హామీ

న్యూఢిల్లీ, అక్టోబరు 20:

బీహారు పత్రికా బిల్లుపై వచ్చిన అభ్యంతరాల గురించి సభ్యే శారంలో చర్చలు జరుపుతామని సమాచార ప్రసార శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పి. సాల్వే పార్లమెంటులో తెలియజేశారు. పత్రికా స్వేచ్ఛకి సంబంధించిన ప్రధానమైన సమస్యలు ప్రతిపక్షాలు, పత్రికల యాజమాన్యాలు తమను కలుసుకుంటున్నారని పార్లమెంటు ఉభయ సభలలోనూ చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

మంగళవారం నాడు తాను ఐదు సమూహ ప్రతినిధులతో జరిపిన చర్చలలో ఈ పేరుకు ఉత్పన్నం అయిందని అయన అన్నారు. ఈ బిల్లుపై చర్చలు పూర్తయిన తరువాతనే రాష్ట్రపతి దీనికి ఆమోదం తెలుపుతారని తాను హామీ ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు. పత్రికా వ్రాతలను అరికట్టాలని ప్రభుత్వం పట్టుదలతో వున్నట్లుకి ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛ చాలా ముఖ్యమైనది, అత్యావశ్యకమైనదని రాసినదని కూడా భావిస్తోందని ఆయన చెప్పారు. రాజ్యాంగంలో హామీ ఇచ్చిన పత్రికా స్వేచ్ఛను ప్రభుత్వ ఎన్నడూ కుంటించలేదని ఆయన స్పష్టంచేశారు.

పత్రికల ప్రతినిధులు చర్చలకు అవసరమైన వాతావరణం నెలకూడ దని విషయంలో తాను పట్టుదలగా వున్నామని చెప్పినట్లు శ్రీ సాల్వే తెలిపారు, రేపు రాజధానిలో జరిగే ఈరోజు గింపుద్వారా ఈ సమస్యను రాజకీయ సమస్యగా మార్చడానికి, చర్చలకు అనవసరమైన సౌహార్ద వాతావరణాన్ని చెడగొట్టడానికి ప్రయత్నం జరిగి తే తాము దాన్ని అనుమతించబోమని ఆయన అన్నారు.

ఈ చర్చల దృష్ట్యా ప్రభుత్వం బీహారు బిల్లును హడావుడిగా ప్రవేశపెట్టకుండా అని రాజ్యసభలో ఒక సభ్యుడు ప్రశ్నించగా సమాధానం చెప్పడానికి శ్రీ సాల్వే నిరాకరించారు.

ఇది ఇలా వుండగా లక్ష్యం నెరవేరే వరకు పోరాటం కొనసాగుతుందని భారత పత్రికా రచయితల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఏ. రామన్ నాయర్ చేశారు. రేపు జరిగే ఈరోజు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 5 వేల మంది పత్రికా విలేకరులు పాల్గొంటారని ఆయన చెప్పారు

లఘు పరిశ్రమలకు పారిశ్రామికాభివృద్ధి బాంకు ఋణాలు: మంత్రి వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 20

భారత పారిశ్రామికాభివృద్ధి బాంకు లఘుపరిశ్రమలకు ఋణాలు ఇవ్వడం లేదనడం సరికాదని ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ లోక్ సభలో అన్నారు. 1981-82 లో ఈ బాంకు ఇచ్చిన మొత్తం ఋణాలలో 65.1 శాతం ప్రాధాన్య రంగాలలో లఘుపరిశ్రమలకే ఏ పెద్ద పరిశ్రమలకిచ్చినది 7.3 శాతం మాత్రమేనని ఆయన చెప్పారు

భారత పారిశ్రామిక అభివృద్ధిబాంకు అధికార వాటాదనాన్ని 200 కోట్ల రూపాయల నుండి 500 కోట్ల రూపాయలకు పెంచే ప్రతిపాదిత బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ మంత్రి పైవిధంగా అన్నారు. బిల్లు ఆ తరువాత మూజువాణి వోటుతో ఆమోదించబడింది.

ఈ బాంకు పెద్ద పరిశ్రమలకు సహాయం ఇవ్వరాదని కొందరు సభ్యులు కోరగా అలా అనడం సమంజసం కాదని, అది ప్రభుత్వ విధానానికి వ్యతిరేకమవుతుందని అసలు ప్రభుత్వం సహాయంచేయటమే గమనక అసలే దేశంలో నగం పరిశ్రమలు మూతబడిపోతాయని శ్రీముఖర్జీ చెప్పారు ఈ బాంకు చిన్న పరిశ్రమలకిస్తున్న ఋణాలు అయితే కాయేడు ఎక్కువవుతున్నాయని ఆయన అన్నారు.

పెనుకి బడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు ఈ బాంకు సహాయం ఇవ్వడం లేదన్న ఆరోపణకు సమాధానమిస్తూ దేశంలో పరిశ్రమలు లేని జిలాలు 84 కాగా 26 జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఈ బాంకు ఋణాలిచ్చిందని, ఇతర జిల్లాలకు సంబంధించిన ప్రతిపాదనలకు త్వరగా కోవరం జరుగుతుందని ఆయన చెప్పారు.

అస్సాం సమస్య పరిష్కారమయ్యాకే అసెంబ్లీ ఎన్నికలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 20

అస్సాం ఉద్యమ నాయకులతో విదేశీయుల సమస్యపై నామరస్యపూర్వకమయిన పరిష్కారం అయితేంతవరకు అస్సాం శాసనసభ ఎన్నికలు జరపరాదని రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

లోక్‌సభ ఆమోదించిన రూపంలో అస్సాం అప్రూసిలేషన్ (నెం. 2) బిల్లుపై సభలో చర్చ జరిగింది.

బిల్లుతోపాటు కొన్ని సవరణలను అత్యావసర సవరణలుగా ప్రతిపాదిస్తూ అస్సాం ప్రభుత్వం జారీచేసిన నోటిఫికేషన్‌ను ఆమోదించే చట్టబద్ధమైన తీర్మానాన్ని దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ ఎస్. ఆర్. లక్ష్మీనారాయణ ప్రవేశపెట్టారు

బిల్లు తీర్మానం కలిపి చర్చ జరుపబడుతుంది.

అస్సాం సమస్య పరిష్కారమయ్యాకే అసెంబ్లీ ఎన్నికలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 20

అస్సాం ఉద్యమ నాయకులతో విదేశీయుల సమస్యపై నామరస్యపూర్వకమయిన పరిష్కారం అయితేంతవరకు అస్సాం శాసనసభ ఎన్నికలు జరపరాదని రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

లోక్‌సభ ఆమోదించిన రూపంలో అస్సాం అప్రూసిలేషన్ (నెం. 2) బిల్లుపై సభలో చర్చ జరిగింది.

బిల్లుతోపాటు కొన్ని సవరణలను అత్యావసర సవరణలుగా ప్రతిపాదిస్తూ అస్సాం ప్రభుత్వం జారీచేసిన నోటిఫికేషన్‌ను ఆమోదించే చట్టబద్ధమైన తీర్మానాన్ని దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ ఎస్. ఆర్. లక్ష్మీనారాయణ ప్రవేశపెట్టారు

బిల్లు తీర్మానం కలిపి చర్చ జరుపబడుతుంది.

మణుగూరులో బారజల కర్మాగారం

న్యూఢిల్లీ, అక్టోబరు 20

ఆంధ్ర ప్రదేశ్‌లోని మణుగూరు వద్ద, మహారాష్ట్రలోని తాలిపైట్ పెద్దవాగు రెండు భారజల కర్మాగారాలు ఏర్పాటు అవుతాయని లోక్ సభకు బుధవారం నాడు తెలియ చేయబడింది

మణుగూరులో ఏర్పాటయ్యే భారజల కర్మాగారానికి రు. 421.60 కోట్లు ఖర్చు అగుతుంది. దీని ఉత్పాదన శక్తి 200 టన్నులు ఉంటుంది. నిర్మాణం 1988 నాటికి పూర్తి అవుతుంది.

రు. 100 అదా చేయండి.
30 రోజులు కేవలం ఉచితం – భారత దేశంలో ప్రప్రథమం

అత్యంత సుందరమైన సరికొత్త టు-ఇన్-వన్ స్టైలిష్ 2 బ్యాండ్ ట్రాన్సిస్టర్ ప్రత్యేక ఎల్ కెడి & ఎఫ్/ఎం పాట్టలతో సహా రూ. 280 విలువైనది. అన్ని పన్నులతో కేవలం 180 మాత్రమే. స్టాకు అవసరం.

వివరాలకు ఎ.పి.పి. ద్వారా ప్రతి గ్రామం, పట్టణానికి ఎంపబడుతుంది. లేదా నేరుగా మీ ఆర్డర్ పంపండి:

MAHARAJA ELECTRONICS (AP)
D 49 Arjun Nagar, SJ Enclave, N. Delhi-29.

అంధ్రప్రదేశ్ ప్రభుత్వము — అటవీ శాఖ

టెండరు నోటీసు

ఈ క్రింద గల స్పెసిఫికేషన్ మరియు పరిమాణాలలో పాలిథిన్ సంచులు సరఫరా చేయు కొరకు తయారీదారులు మరియు సరఫరాదారుల వద్ద నుండి సీలు వేసిన టెండరు క్రింది సంతకం దారునిచే కోరబడుచున్నవి. బరువు పద్ధతి మీద రేటును, కేజీకి సంచుల సంఖ్యను తెలుపవలెను.

	సైజు	గేజ్	సంచుల సంఖ్య	
			అదుకోబడినవి	బరువు
1	కేటగిరీ – I	8×4	150	27.3750 లక్షలు
2	కేటగిరీ – II	8×4	100	9.1250 లక్షలు
				36.5 లక్షలు

నిబంధనలు:

(1) సరఫరా చేయవలసిన పాలిథిన్ సంచులు పైన చూపిన విధముగా పూరిగ నవంబర్ 1982 నుండి డిసెంబర్ 1982 వరకు తయారుచేయవలెను

(2) పాలిథిన్ సంచులు ఈ డివిజన్ కు చెందిన రేంజి స్టోరులకు అనగా మెహబూబ్‌నగర్, కొడంగల్, అమరంగల్, గద్వాల్ మరియు వనపర్తి లకు డెలివరీ చేయబడును.

(3) నిబంధన 2 నందు చూపిన విధముగా పైన చూపిన హెడ్ క్వార్టర్స్, ఫారెస్టు రేంజి ఆఫీసర్లచే పరిమాణం మరియు సంచుల సంఖ్య సరి చూచిన తర్వాత తెల్లటిలు చేయబడును.

(4) టెండరుదారుడు ఈ టెండరు ఫారమునకు దరఖాస్తు రూ. 5000 లను డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, మెహబూబ్ నగర్ వారి పేరు డి.డి. లేదా పి.ఓ. ద్వారా జతపరచవలెను.

(5) డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, వారిచే టెండరు అందుకోబడు ఆఖరు తేదీ– 3–11–1982 నాడు మ. 1–00 గంటవరకు. మరుసటి రోజున మ. 1 గంట తర్వాత అందుకోబడిన ఏదైనా టెండరు పరిశీలించబడదు.

(6) టెండర్లు డివిజనల్ ఆఫీసర్, మెహబూబ్ నగర్ వారిచే గాని లేదా వారిచే అధికారం మివ్వబడిన ప్రతినిధిచే గాని తేది 3–11–82 నాడు సా. 4 గంటలకు టెండరుదారుల సమక్షంలో తెరవబడును.

(7) ఏ కారణం తెలుపకనే ఏ టెండరునైనా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకూ డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ వారు అధికారం కలిగి యున్నారు.

(8) టెండరుదారులు వారి చిరునామా వివరాలు మరియు ధరావత్తు వివరాలు స్పష్టంగా తెలుపవలెను.

(9) టెండరు అంగీకరించబడిన వక్షంలో టెండరుదారుడు అమ్మకం పన్ను భరించవలెను.

(10) టెండరు నిబంధనలలో ఏమైన మార్పులు చేర్పులు వున్న యెడల టెండర్లు తెరుచు ముందుగా ప్రకటించబడును

డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు,
మెహబూబ్ నగర్.

DIPR No. 1931/Advt./C2/82.

VISAKHAPATNAM STEEL PROJECT
(A GOVT. OF INDIA UNDERTAKING)
APSRTC COMPLEX
VISAKHAPATNAM-530 020
ANDHRA PRADESH
CABLE: UBERM TELEX No. 0495—334 284

చలానా రి4370 (10 కాపీలు)

కన్‌స్ట్రక్షన్ డిపార్టుమెంటు

టెండరు నోటీసు

నెం VSP-47 of 1982-83 తేది 15 అక్టోబర్ 1982

ఈ దిగువ ఇవ్వబడిన అనుభవం గల కాంట్రాక్టర్లు / పేరు గల సంస్థల / భారత ప్రభుత్వ లేదా రాష్ట్ర సంస్థల నుండి నిర్ణీత పారములో సీలు వేసిన అయితుంది టెండర్లు కోరబడుచున్నవి.

(1) పని పేరు: విశాఖపట్నం స్టీల్ సిటీ లోని సోషియల్ కాంప్లెక్స్‌లోని ప్రైమరీ–కమ్–నర్సరీ స్కూల్ యందు పవర్ మరియు లైటింగ్ బిగింపులు. (స్పెసిఫికేషన్ నెం. VSP-1TE-S,

(2) ధరావత్తు సొమ్ము డివిజిటు: టెండరు వేసిన విలువలో 1% (ఒక శాతం)

(3) టెండరు డాక్యుమెంటు ఖరీదు: రూ. 25/– స్వయముగా లేదా పోస్టు ద్వారా రూ. 40/– టెండరు డాక్యుమెంట్లు ఖరీదుకు నగదుగా గాని లేదా రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్, విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్ట్ పేర్న విశాఖపట్నం వద్ద గల ఏదయిన షెడ్యూల్డ్ బ్యాంక్ నందు చెల్లింపబడుటకు గా పొందిన ఆకౌంటు పేయీ డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లింప వలెను.

(4) టెండరు డాక్యుమెంట్ల జారీ: 22–10–82 నుండి 5–11–82 (మ. 3–00 గంటల వరకు.)

(5) టెండర్లు అందుకోబడు ఆఖరు తేదీ, సమయం మరియు స్థలము– 8–11–1982 నాడు ఉదయం 10 గంటలకు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (కాంట్రాక్ట్స్), వారి కార్యాలయము, విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్టు నందు.

(6) టెండర్లు తెరచు తేదీ మరియు సమయము: 8–11–1982 నాడు ఉదయం 10–30 గంటలకు,

(7) పని పూర్తికి సమయం : 45 రోజులు.

(8) ప్రత్యేక సూచనలు :
టెండరు డాక్యుమెంట్లు పొందుటకై దరఖాస్తును డూప్లికేట్ నందు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (కాంట్రాక్ట్స్) వారి చిరునామాకు పంపవలెను.

(9) టెండరు డాక్యుమెంట్లుగాని లేదా టెండర్లు చేరుటలో జరుగు ఏ విధమైన ఆలస్యములకు నష్టములకు లేదా అందకపోయినా రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ఏ విధమైన బాధ్యత వహించదు.

(10) టెండర్లు పొందిన టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

(11) ఏ కారణం చూపకనే టెండరు డాక్యుమెంట్లు జారీ చేయుటకు/తిరస్కరించుటకు, విదేని లేదా అన్ని టెండర్లను పూర్తిగ/పాక్షికంగా అంగీకరించుటకు / తిరస్కరించుటకు అధికారం రిజర్వ్ చేసుకోనబడినది.

మిగ్–23 విమానాల ఉత్పత్తిపై పునరాలోచన లేదు

న్యూఢిల్లీ, అక్టోబరు 20:

ఎఫ్ 16 యుద్ధ విమానాలు లేదా మిగ్ యుద్ధంలో తమ్మీకు విజయవంతంగా తలపడాయని, ఇప్పటికే వీటిని ఉపయోగించి విజయాలు సాధించినట్లు వారిచే మిగ్.23 విమానాలు తాపిదాటికి తట్టుకోలేక పోయాయన్న వార్తలు చూచామని రాజ్య సభకు ప్రభుత్వం తెలియచేసింది.

అయితే ఈ నిజమైన సరైన సమాచారం ఏదీ భద్రతా శాఖల వద్ద లేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పార్లమెంటులో ప్రకటించారని ఇప్పుడు సమాధానంలో రక్షణ మంత్రి శ్రీ ఆర్ వెంకట్రామన్ తెలియచేశారు. ఎఫ్–16 విమానాలు సేకరించే సూచన ఏదీ ప్రభుత్వాలవద్ద లేదన్నారు.

ఎఫ్–16, మిగ్–23 యుద్ధ విమానాలు రెండింటికీ దీటుగా పనిచేస్తాయని, పరిమితులు దాటివున్నాయని, కనుక మిగ్.23 విమానాల కూర్పు ఉత్పత్తి గురించి పునరాలోచన చేసే ప్రశ్న లేదని ఆయన అన్నారు.

అధ్యక్షుల తయారీలో పాకిస్తాన్‌కు చైనా లిచ్చిన సహాయపడిన వార్తలు పత్రికలలో చూచామని, అయితే గత ఏడు యుద్ధాలలో సరైన సమాచారం ఏదీ ప్రభుత్వం వద్దలేదని శ్రీ ఎస్. నిజలింగప్ప ఇచ్చిన ప్రతిపూర్వక సమాధానంలో శ్రీ వెంకట్రామన్ వివరించారు.

యు.పి.బి.జె.పి. లెజిస్లేచర్ పార్టీ నాయకుని మృతి

లక్నో, అక్టోబరు 20:

ఉత్తరప్రదేశ్ బి.జె.పి. లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ రవీంద్ర కిషోర్ షాహి గత రాత్రి ఇక్కడి మెడికల్ కాలేజీలో కొంతకాలంగా అయిన అస్వస్థతతో ఉన్నారు.

శ్రీ షాహి వయసు 54 సంవత్సరాలు. ఆయనకు భార్య ఇద్దరు కొడుకులు, ముగ్గురు కొమార్తెలు ఉన్నారు.

సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల ఇక్కట్లు

వరంగల్, అక్టోబరు 20:

మెదక్ జిల్లా దేవనూర్, అల్లదురం, కరీంనగర్ జిల్లా రాగోడ్ మొ కొమ్మాల, వేరిడిగుండాలలో వున్న హాస్టళ్ళ విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని అధికారులు ఈ హాస్టళ్ళను ఇటీవలనే తనిఖీచేయలేదని జిల్లా పేజీలకబడిన తరగతుల విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ టి. రాజమల్లయ్య పేర్కొన్నారు.

జిల్లా సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో వుండే హైస్కూలు విద్యార్థులకు వార్డెన్లు నాణ్యమైన భోజనాన్ని పెడుతున్నారని, ప్రభుత్వం గత సంవత్సరం నెలకొల్పిన అహారవార్డులు పెట్టినా కూలి అహారాన్ని వార్డెన్లు పెట్టడంలేదని ఆయన ఆరోపించారు.

తమకు జరుగుతున్న అన్యాయాన్ని గూర్చి విద్యార్థులు ఉన్నతాధికారులకు తెలపితే వారి పేర్లు ఆ విద్యార్థులపై కక్ష సాధిస్తున్నట్టు తమకు తెలిసిందని ఆయన ఆరోపించారు. (హెచ్.న)



30 సం. సంపన్న వైశ్యాబ్రాహ్మణ గ్రాడ్యుయేటు వ్యాపారస్తునకు అందమైన గోత్రం, అదే కులమైన లేక కాపుకప్పు రెడ్డి, తెలగ కులములకు చెందిన విద్యా వివరము సంస్కారము పొడగారి రూపవతి అయిన వధువు కావలెను. వివరములకు బాక్సు నెం. 658 సి/o. ఆంధ్రప్రభ, విజయవాడ—3

కావలెను

సైన్సు, లెఖ్ఖలు, ఇంగ్లీషు బోధించు బి.యిడి., పోస్టుగ్రాడ్యుయేట్స్ కావలెను. విశ్వభారతి విద్యా నికేతన్, గుడివాడ, కృష్ణాజిల్లా – 521001.

విశాఖజిల్లాలో తుపాను బాధితులకు సహాయం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విశాఖపట్నం, అక్టోబరు 20 : తుపాను ప్రమాదంలోతనెల 16న ఇక్కడ నలుగురు మరణించారు. మృతులకుటుంబాలకు ముఖ్యమంత్రిశ్రీ విజయభాస్కరరెడ్డి తమ తీవ్ర సంతాపం తెలియజేస్తూ సందేశం పంపారని విశాఖ జిల్లా కలెక్టరు శ్రీ పి. అర్జునరావు తెలియచేశారు. తుపానులోగాయపడినవారి పట్ల కూడా ముఖ్యమంత్రి తమ విచారం వ్యక్తపరచారు.

మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించగలదని, తుపాను బాధితులకు పూర్తి సహాయం అందజేయగలదని ముఖ్యమంత్రితో వీ యిచ్చారు.

మేయరు ప్రకటన

విశాఖజిల్లాలోను, విశాఖ పట్టణంలోను వర్షాలుబాగావడినందుకు నగర కార్పొరేషన్ మేయర్ శ్రీ ఎస్. ఎస్. ఎస్.రెడ్డి హర్షం తెలిపారు. జిల్లాలోని చెరువులు, రిజర్వాయర్లు నీటితో నిండగలవని, నీటి సరఫరా మెరుగు పడగలదని ఆయన ఆశాభావంవ్యక్తపరచారు.

అయితే తుపాను వల్ల ప్రాణనష్టం, ఆస్తి నష్టం సంభవించడంపట్ల ఆయన విచారం వ్యక్తపరచారు.

ఐ.డి.పి.ఎల్. పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ అక్టోబరు 20:

ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (ఐ.డి.పి.ఎల్) సంస్థను పునర్వ్యవస్థీకరించబోతున్నామని సంస్థ విధానాన్ని పూర్తిగా మార్చివేయనున్నట్లు కేంద్ర రసాయన, ఎరువుల శాఖ మంత్రి శ్రీ వసంత సాఠే నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ప్రభుత్వ అదీనంలో నడిచేస్తున్న ఈ పరిశ్రమలలో అవకతవకలు జరిగినట్లు వార్తలు వస్తున్నవేనని శ్రీ సాఠే ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానం ఇస్తూ అంగీకరించారు.

నష్టాలలో పడుకుపోతున్న లిటుకు పరిస్థితులలోనం, పని భారాల దందు పనిచేయడం పెరగడం, పెట్టుబడి దివాలికి పరిస్థితుల అమ్మకం దరంకు పద్దెన పొందిన ఇతరపోటీయే కారణమని ఆయన వివరించారు. అవకతవకలకు బాధ్యులైన వ్యక్తులను గుర్తుపట్టేందుకు, లిటు ఎలా పెరిగిపోతున్నదో తెలుసుకొనేందుకు దర్యాప్తు జరుపుతామని, అవసరమైతే "దర్యాప్తు జరపితే ఏమి తేలలేదని అందుకే తమకొ ఎలాంటి చర్యలను తీసుకోలేదన్నామని శ్రీ సాఠే సమాధానమిచ్చారు.

ఈ సందర్భంగా శ్రీ హేమవతి నందన్ బహుగుణ శ్రీ సాఠేకు సంధ్యత్వ తాగ్వితాడిల జరిగింది మొదట శ్రీ బిపిసింగ్ శ్రీ ఆర్.కె. పోలేల మూల ప్రశ్నకు సమాధానం ఇస్తూ, యీ పరిశ్రమలో 1981–82 సంవత్సరంలో 2 కోట్ల 74 లక్షల రూపాయలు లిటు ఏర్పడిందని మంత్రి తెలియచేశారు.

వర్తమానంలో ఇంతవరకు 75 కోట్ల 18 లక్షల రూపాయల లిటు ఏర్పడిందని శ్రీ సాఠే పిల్లడించారు.

భుట్టో కొడుకులకు కోర్టు నోటీసులు

లాహోర్, అక్టోబరు 20:

భుట్టో కుమారులు మీర్ మరియు షాన్ భుట్టో, హిజ్బుల్ భుట్టోలకు ఇక్కడి సెషన్ న్యాయస్థానం ఎదుట హాజరు కావలసిందిగా పాక్ పైకారాదారులు నోటీసు జారీ చేశారు. కోర్టుకు హాజరై గత ఏడాది ప్రభుత్వ అనుకూల రాజకీయ వాదిని హత్య చేశారన్న ఆరోపణకు వారు యిపి ఇవ్వవలి కోరారు.

వారం రోజులలోగా కోర్టుకు హాజరు కాని పక్షంలో వారు పరారీ అయినట్లు భావించి వివరణ జరిపిస్తామని వారికి హెచ్చరించారు

జియా ఉల్ హక్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న చౌదరి జహూర్ ఎలాహిని హత్య చేశారనేది అరోపణ. దీనికి పిర్ బ్యాంపిపై రోపణ. దీనికి భుట్టో కొడుకులు బాధ్యులు.

షెడ్యూల్డు కులాలకు పాలిటెక్నికులలో ప్రత్యేక ఉపాధికల్పన

హైదరాబాదు, అక్టోబరు 20:

షెడ్యూలు తరగతులకు చెందకబడిన అర్హులుగా పనుకబడిన తరగతులలో కడదర్యోగులయిన విద్యావంతులకు రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్‌లలో సాంకేతిక విద్యాశాఖ ద్వారా ప్రత్యేక ఉపాధి కల్పన కార్యక్రమాలను చేపట్టింది.

విశాఖపట్నం, హైదరాబాదు, గుంటూరు, కాకినాడ, నెల్లూరు, తిరుపతి, వరంగల్, పొద్దుటూరు, కాకినాడ ఆంధ్రా పాలిటెక్నికలలో ఒక్కొక్కదానిలో 40 సీట్లు చొప్పున ఇంజనీరింగ డిప్లొమాలో అదనపు తరగతులు ఏర్పాటయ్యాయి. అదేవిధంగా పార్వతీపురములో 30, మెకానికల్ ఇంజనీరింగులో 30, మెటలర్జీలో 15, కమ్మర్షియల్ ప్రాక్టీసులో 30, జహీరాబాదులో సాంకేతిక స్కూలులో 40 సీటును రాష్ట్రంలో వాటిపెట్టుకొన్నారు. మొత్తం 880 సీట్లు ఈ కేటాయించడాయి. ఈ తరగతులలో చేరే విద్యార్థులు ఆయాజిల్లాల ఎంపాయిమెంటు ఎక్స్చేంజులలో పేరు నమోదుచేసుకొని ఉండాలి. జిల్లాకలెక్టరు అధ్యక్షుడుగా ఉండే జిల్లా ఎంపాయిమెంటు ఎక్స్చేంజి సంబంధిత అధికారులు పాలిటెక్నికల్ ప్రిన్సిపాలు రు వీరందరి కలసి జిల్లా ఎంపాయిమెంటు ఎక్స్చేంజి సంబంధిత కాపు తెలుసు! పన్ను.

నర్సింహపురంలో విద్యుదీకరణ

హుజూరాబాద్‌నగర్, అక్టోబరు 20:

హుజూరాబాద్‌నగర్ సమితి నర్సింహపురం గ్రామంలో లక్ష 10 వేల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన విద్యుదీకరణకు శనివారం సభ్యుడు శ్రీ ఏ. రాజు శంకుస్థాపన చేశారు. ఈ వెల 75 శాతం ప్రారంభోత్సవం చేశారు.

హుజూరాబాద్‌నగర్ కాలువల చివరి భూములు గల గ్రామాలను తిరువు పాంతాలగా ప్రకటించబడిన హుజూరాబాద్‌నగర్ సమితి అధ్యక్షుడు శ్రీ సాముల శివారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కరీంపూరం గ్రామ విద్యుదీకరణకు కోరాడ సమితి అధ్యక్షుడు శ్రీ కె. జగేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ విద్యుదీకరణకు మొత్తం రు. 2,34 లక్షల ఖర్చు అయినవి.

సాగర్ జలాలకు విజ్ఞప్తి

జనవరి మొదటివరకు సాగర్ జలాలు సరఫరా చేస్తున్న దృష్ట్యా పాలకీడు, జాజిపాడు, గుండపాడు తదితర గ్రామాలలో వేరుశెనగ పంట వేయడానికి పూనుకుంటున్నారని వ్యవసాయశాఖ అనిసిటెంట్ డైరెక్టరు ఎ.పి. రావు హుజూరాబాద్ సమితి అధ్యక్షుడు శ్రీ సాముల శివారెడ్డి విజ్ఞప్తిచేశారు.

నడిగూడెం, కోదాడ, మోతె, సూర్యాపాడు, గుండపాడు, అలగాపురం గ్రామాలలో వరిపొలాలు పండలేదనాయి. ముఖ్యంగా నడిగూడెం పాలకీడు గ్రామాలకు కాలువల నీరు సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. (హిందూ)

న్యూఢిల్లీ, అక్టోబరు 20

రాష్ట్రపతి శ్రీ జైల్ సింగ్ ఈ మాసాంతానికి స్వదేశానికి తిరిగి వస్తారు.



బిల్లా-రంగా

పి. ఎస్. ఆర్. పిక్చర్స్ పతాకం క్రింద పింజల నాగేశ్వరరావు నిర్మించిన వర్ణ చిత్రం "బిల్లా—రంగా" లో సామాన్య ప్రేక్షకులకు కావలసినంత కాలక్షేపం కలుగజేసే అంశాలు పుష్కలంగా ఉన్నాయి. క్రమబద్ధ చిత్రాలను తీయడంలో అందెవేసినచేయి అయిన కె.ఎస్. ఆర్. దాస్ ఈచిత్రానికి దర్శకుడు. చిత్రంలో అడుగడుగునా కొత్త తరహా స్టంట్స్‌వున్నాయి. వీటికితోడు యువతరం అభిమాన నటులయిన చిరంజీవి, మోహన్‌బాబుల పోటా పోటీ నటన ప్రేక్షకులచేత చప్పట్లు కొట్టిస్తుంది.

చిత్రంలో కథ యిది—బ్యాంకి దోపిడి కేసులో జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చిన బిల్లాకు, రవుడీ అయిన రంగాకు మధ్య పరిచయం పోట్లాటలు, కొట్లాటలతో ప్రారంభమవుతుంది. అయితే తా మిరువురు ఒకే వ్యక్తికోసం అన్వేషిస్తున్నట్లు తెలుసుకుని ఇద్దరూ చేతులు కలుపుతారు. రవిరాజు అనే దుర్మార్గుడు బిల్లా తండ్రి అయిన ఇనస్పెక్టర్ విష్ణును, రంగా తల్లి దండ్రులను దారుణంగా హతమార్చి, ఘరానా పెద్ద మనిషిగా జీవిస్తుంటాడు. ఆ రవిరాజు కోసమే బిల్లా, రంగాలు అహర్నిశలూ అన్వేషిస్తారు.

బిల్లా ఎస్. పి. కుమార్తె శ్యామలను ప్రేమిస్తాడు. వేశ్య వాటికనుంచి స్వప్నను రక్షించిన రంగా ఆమెను వివాహం చేసుకొంటాడు. ఒక బిడ్డ పుట్టిన తరువాత భార్య శీలాన్ని శంకించిన రంగా బిడ్డతో సహా వెళ్ళిపోతాడు. స్వప్నకు బిల్లా అనుకోకుండా ఆశ్రయమిచ్చి వెర్రిబిలా మానుకొంటాడు. స్వప్న మూలంగా బిల్లా, రంగాల మధ్య మళ్ళీ వైరం వస్తుంది. రవిరాజు ఈ పరిస్థితిని తనకు అనుకూలంగా ఉపయోగించుకోడానికి ప్రయత్నిస్తాడు. అయితే బిల్లా, రంగా కలిసి రవిరాజును ఎలా పట్టించారనేది పతాక సన్నివేశం.

బిల్లాగా చిరంజీవి, రంగాగా మోహన్ బాబు పోటా పోటీగా మంచి హావభావాలు నటించారు. వారికోసం రాజా సమకూర్చిన స్టంట్ చిత్రానికి అయువు పట్టు. బిల్లా ప్రేయసిగా శ్యామల, రంగా భార్యగా స్వప్న నటించారు. పతాకం బాగా కూర్చిన వేటూరి, సి. నా. రే పాటలు శ్రావ్యంగావున్నాయి. ఉత్తమ మాటలు వ్రాశారు. ఎస్. ఎస్. లాల్ సినోగ్రఫీ నిర్వహించారు. లక్ష్మి ఫిలింస్ ద్వారా ఈ చిత్రం ఆంధ్రలో విడుదలయింది.

— వి. ఆర్.

విజయవాడ రైల్వేస్టేషన్‌లో భోజనం చేసి వెళ్లండి!

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 20 : విజయవాడ రైల్వే స్టేషన్‌లో భోజనంచేసి వెళ్లండి, అవసర పదార్థాలు పొట్లాలు కూడా తీసుకొని వెళ్లండి! ప్రయాణం చాలాఆలస్యం కావచ్చు విజయవాడ రైల్వేస్టేషన్‌కు వెళ్లిన ప్రయాణికులకు మైక్‌లో వినిపించే అహ్వానం ఇది

గూడూరు—మద్రాసు మధ్య భారీవర్షం మూలంగా గత సాయంత్రం, ఈ ఉదయం రావలసిన పి రైలు ఇవాళ మధ్యాహ్నం వరకు రాలేదు అవన్నీ సాయంత్రానికి వస్తాయని ఆశిస్తున్నారు.

53 మద్రాసు—హైదరాబాద్, 15 మద్రాసు ఢిల్లీ, జి. టి., 87 తిరుమల, 90 బొకారో, 131జయంతి, 4మెయిల్, 43 నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌లు ఏపీ ఇక్కడకు చేరుకోలేదు. సుమారు 15 గంటలు ఆలస్యంగా నడుస్తున్నాయి.

మద్రాసు నుండి రావలసిన రైళ్లు రాక పోవడంతో ఇటు నుంచి వెళ్లవలసిన కూడా వెళ్లలేదు. విజయవాడ స్టేషన్‌లోని అన్ని మార్గాలపైన రైళ్లు నిలిచి ఉండిపోయాయి. 37 జనతా, 52 లింక్, 141 కోరమాండల్, 18 జనతా మున్నగునవి అందులో కొన్ని.

నెల్లూరు బస్‌డిపోకు నష్టం

భారీ వర్షం కారణంగా నిన్నటి నుంచి ఈ ఉదయం 8 గంటల వరకు నెల్లూరు డిపో నుండి ఏ బస్సు సర్వీసు నడవలేదని ఇక్కడి ఆర్. టి. సి. వర్గాల నెల్లడించాయి వాకాడు, సూళ్ళూరుపేట, శ్రీహరికోట డిపో సర్వీసులు పూర్తిగా దెబ్బతిన్నట్లు వారుచెప్పారు.

నెల్లూరు డిపో గ్యారేజికి కూడా నష్టం వాటిల్లిందని, పైకప్పు కొన్ని చోట్ల ఎగిరిపోయిందని, ప్రహరీగోడ కూలిపోయిందని ఆర్. టి. సి. వర్గాలు నెల్లడించాయి.

ఒంగోలు డిపో సర్వీసులు కూడా కొన్ని రద్దు చేయబడినాయని, ప్రయాణికులసంఖ్య సామమాత్రంగా ఉన్నదని ఇక్కడకు వర్తమానం చేరినట్లు ఆ వర్గాలు తెలిపాయి.

విజయవాడలో 3 దుక్కుల వర్షం

విజయవాడలో గతరాత్రి సుమారు 3 దుక్కులు (33.8 మి.మీ) వర్షం కురిసినట్లు వాతావరణం తెలిపింది.

ఈ ఉదయం నుంచి అడపా దడపా జల్లులు పడుతున్నాయి.

టీవీలో ఈరోజు

శ్రీ కృష్ణ రాయబారం. శనివారం వాటికలలో కొన్ని మార్పులు ఆరోగ్య పేజీ మహాభాగ్యం. కొత్త పిగళ్ళు, హిందీ కార్యక్రమం.

పాకిస్తాన్‌కు అమెరికన్ ఎఫ్–16 యుద్ధవిమానం బట్వాడా

ఇస్లామాబాదు, అక్టోబరు 20:

అమెరికా పాకిస్తాన్ విమాన దళానికి మొదటి సారిగా సరఫరా చేసిన ఎఫ్–16 రకపు యుద్ధ విమానాలు ప్యాక్వాడన్‌ను సర్‌గోధా విమాన స్థావరంలో దిగి ఉంచుతారు. అది ఇక్కడికి 200 మీటరు దక్షిణంగా ఉంది.

అమెరికా ఇవ్వజూపిన 40 ఎఫ్–16 యుద్ధ విమానాలలో మొదటి దానిని పాక్ విమానదళం "ప్రాజెక్టు పాల్కన్" డైరెక్టరు ఎయిర్ కమడోర్ హాక్ ముల్లాకు జనరల్ జియాకు రాయబారి మాన్యం మొన్నహోర్డ్‌వర్త్(బిక్వాస్)లో అందచేసింది.

అమెరికాలో గత జులై మంచి ఈ విమానాలు నడపడంలో ఇవ్వబడిన శిక్షణ పొందుతున్న పాకిస్తానీ పైలట్లు, పాంకేతికులు ఈ విమానాలు సరిగోధా చేరకముందే పాకిస్తాన్ చేరుకుంటారు.

ఐక్ విమానదళం మార్కింగులలో ఉన్న మొత్తం అరు ఎఫ్–16 యుద్ధ విమానాలను అమెరికా విమానదళం పైలట్లుతీసుకువెళ్లి పాకిస్తాన్‌కు తీసుకు వస్తారు.

ఈ విమానాల అప్పుకింద 3.2 బిలియన్ డాలరు ఆర్థిక సహాయం, సైనిక సామగ్రిని కొనడానికి ఇచ్చిన ఋణానికి అదనంగా అందుతోంది.

ఇది ఇలా ఉండగా ఈ సహకార కార్యక్రమంలోనే అమెరికా అయుధాల సరఫరా ఇంతకుముందే ఆరంభమైందని పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ జియా పొరుగువారికి తెలియచేశారు. పెషావర్‌కు 25 కి.మీ దూరాన గల దోషాలో మాజీ సైనికుల సెలవుకాలం సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ మాట అన్నారు.

శాంతి రాయబారి ఆరోపణల ఖండన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 20:

ఆంధ్ర జిల్లాలో యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ వి. శాంతి కుమార్ కాంగ్రెస్ (ఐ) శ్రేణుల ఇందిరాగాంధీ పేరిట విరుచుకుపడుతున్నట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను జిల్లా కాంగ్రెస్ (ఐ) నాయకులు ఖండించారు. శ్రీ శాంతికుమార్ ఇటీవలి కార్యక్రమాలు అని వారు పేర్కొన్నారు. శ్రీ శాంతికుమార్ చిత్తశుద్ధిని అనేక కార్యక్రమాలను విశ్వసిస్తున్నారని వారు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

సంయుక్త ప్రకటనపై కృష్ణాజిల్లా షెడ్యూల్డ్ కులాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ చిరంజీవి, కార్యదర్శి శ్రీ కె. బాబూరావు, శ్రీయుతులు కె. సత్యనారాయణ, కె. యాకూబ్, ఎస్. వెంకటేశ్వర్, డి. దుర్గాప్రసాద్ (హైదరాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణా, (ఎన్. ఎస్. యు. ఐ నాయకుడు, హైదరాబాద్) సంతకాలు చేశారు.

ఆసియా క్రీడలు: ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ ఆఫీసుల వేళలు మార్పు

న్యూఢిల్లీ, అక్టోబరు 20

ఢిల్లీ, న్యూఢిల్లీలలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు నవంబరు 22 నుండి డిసెంబరు 2 వరకు ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తాయి.

డిసెంబరు 4వ తేదీ శనివారం నుండి అవి తిరిగి ఎప్పటి వేళల ప్రకారం పనిచేస్తాయని అధికార ప్రకటన తెల్పింది.

ఆసియా క్రీడల సందర్భంలో బస్సులలో రద్దీ ఎక్కువగా ఉండటమే కాక్టి ఈ నిర్ణయం తీసుకొనబడింది.

ఈ కేంద్ర కార్యాలయాలన్నీ నవంబర్ 13వ తేదీన (శనివారం) పూర్తిరోజు పనిచేస్తాయి. అందుకు బదులుగా నవంబరు 20న తేదీన వారికి సెలవు ఇవ్వబడుతుంది. అదేవిధంగా డిశంబరు తొలి కూడా సెలవు ఇవ్వబడుతుంది. డిశంబరు 11న కార్యాలయాలు పూర్తి పనిచేస్తాయి

నవంబరు 19న తేదీ శుక్ర–శనివారం ఆసియా క్రీడలు ప్రారంభమవుతాయి. అరోజు ఢిల్లీ, న్యూఢిల్లీ, మరియు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలలో వారు కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలకు కూడా ప్రభుత్వం సెలవు ప్రకటించింది.

కుటుంబ నియంత్రణ పునశ్చరణ తరగతులు

నిజాలపల్లి, అక్టోబరు 20

అనంతపురం జిల్లా నిజాలపల్లి గ్రామంలో తాడిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా. జి. కుళ్ళాయస్వామి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు కుటుంబ నియంత్రణ పునశ్చరణ తరగతులు నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సర్పంచ్ శ్రీ కె. రంగారెడ్డి ఈ తరగతులను ప్రారంభించారు.

జి. డి. ఓ. శ్రీ జి. గోవిందప్ప మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ కార్యక్రమం అమలు పరచటంలో ఉపాధ్యాయుల ప్రమేయం ఎంతైనా అవసరమని కోరారు. డా. జి. కుళ్ళాయస్వామి కేంద్రం, జాతీయ భారత జనాభా పరిస్థితి లక్ష్యాలను వివరించారు. డా. ఎస్. నరసింహులు, శ్రీ

బొంబాయి ట్రావెల్ ఏజంట్లచే మోసపోయిన ముస్లిం యువకులు

న్యూఢిల్లీ, అక్టోబరు 20:

కొందరు అరేబియా వెళ్ళి డబ్బు సంపాదించ కోట్వేదులు కావాలన్న ఆశతో బయలుదేరి విమానం ఎక్కిన 17మంది ముస్లిం యువకులు వేసవిభాగం దిల్లీ పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారట. వీరిలో 13 మంది పోలీసులు పాస్‌పోర్టులు సక్రమంగా ఉన్నాయని ఇమిగ్రేషన్ అధికారులు ముద్రవేశారు కూడా

అయితే అరేబియా బోగస్ వీసాలు పాస్‌పోర్టులని కొద్దిసేపటిలోనే బయటపడింది. వారి మీద ముద్రలు, సంతకాలు అన్నీ బోగస్‌వే

కాబట్టి పోలీస్ ఒక ముఠా వీటిని తయారుచేసి అమాయకులకు అమ్ముతోందని, వారిలో రాకెట్ ఆపరేటర్లను అరెస్టు చేసినట్లు పోలీసు డిప్యూటీ కమిషనరు శ్రీ ఆర్. ఎస్. విహాయే ప్రకటించారు. ఈ ముఠా లోని మిగతా వారెవరో కూడా గుర్తించామని, వారందరినీ త్వరలోనే పట్టుకుంటామని ఆయన అన్నారు. ఇలా అమాయకులు ఎక్కువగా ఎన్నాళ్ళు చేసిన విదేశీయుల ముద్రవేశారు కూడా

అయితే అరేబియా బోగస్ వీసాలు పాస్‌పోర్టులని కొద్దిసేపటిలోనే బయటపడింది. వారి మీద ముద్రలు, సంతకాలు అన్నీ బోగస్‌వే

కాబట్టి పోలీస్ ఒక ముఠా వీటిని తయారుచేసి అమాయకులకు అమ్ముతోందని, వారిలో రాకెట్ ఆపరేటర్లను అరెస్టు చేసినట్లు పోలీసు డిప్యూటీ కమిషనరు శ్రీ ఆర్. ఎస్. విహాయే ప్రకటించారు. ఈ ముఠా లోని మిగతా వారెవరో కూడా గుర్తించామని, వారందరినీ త్వరలోనే పట్టుకుంటామని ఆయన ఆదివారం

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం.ర విశాఖయుజ శు. చవితి : గురువారం

1982వ సం. అక్టోబరు 21, గురువారం, శు. చవితి : వ. 8.49, జ్యేష్ట రా. 1.15, శేషర్జ్యం 6.39 వరకు.

1982వ సం. అక్టోబరు 22, శుక్రవారం శు. పంచమి : వ 11.05, మూల తె.4.13, వర్జ్యం: వ.10.15 మొదలు 12.03 వరకు, రా.2.55 మొదల 4 15 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.

[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. విశాఖయుజ శు. చవితి : గురువారం

అకాలీల దౌర్జన్య ధోరణి

అమృత్‌సర్‌లో మళ్లీ కొట్లాటలు, పోలీసువారి కాల్పులు జరిగి ఒక నిహాంగ్ మరణించినట్లు వార్తలు తెలుపుతున్నాయి. అకాలీ సత్యాగ్రహులు ప్రభుత్వం బస్‌లని తగులబెట్టి, అంగళ్లని దోచుకుని, డిప్యూటీ కమీషనర్ కార్యాలయాన్ని అస్తవ్యస్థంచేసి, పోలీసు సూపరింటెండెంటు కారుని ధ్వంసంచేసి, విధి దీపాలని విరగ కొట్టి పారవెయ్యటంతో పోలీసువారు తుపాకులు పేల్చవలిసి వచ్చింది. పంజాబు ముఖ్యమంత్రి బొమ్మని కూడా అకాలీ సత్యాగ్రహులు తగులబెట్టారు. సుమారు మూడు వందల మంది అకాలీలు పోలీసు కమీషనరు ఇంటిముందు "ధర్నా" చెయ్యటం మొదలు పెట్టారు. అకాలీ దళం అధ్యక్షుడు శ్రీ హరచంద్‌సింగ్ లాంగోవాల్ వలహా మీద వారు తమ ధర్నా ప్రదర్శనలని పోలీసు కమీషనరు ఆఫీసు ముందుకి మార్చారు. అప్పుడే వారు ఆయన కార్యాలయాన్ని ధ్వంసంచేశారన్నమాట. అమృత్‌సర్ అల్లరులలో ఒక ఎక్సిక్యూటివ్ మేజిస్ట్రేటు, ఒక పోలీసు సూపరింటెండెంటు గాయపడ్డారు కూడా. ఇదంతా ఇలాగ ఉండగా ప్రభుత్వంవారు జెయిలులో ఉన్న అకాలీలని విడుదల చేసూనే ఉన్నారు. కొందరు అకాలీలు జెయిలు వదిలి వెళ్లమంటున్నట్లు తెలుస్తుంది. అకాలీ నాయకుడు శ్రీ జయదేవ్ సింగ్ తల్వాండిని అరెస్టుచేసి జెయిల్ మీద వదులుతామన్నా ఆయన కారాగృహంలో ఉండటానికే నిశ్చయించుకున్నారట. అకాలీల సత్యాగ్రహానికి కారణం ఏమిటి? పంజాబులో కాని, ఇంకెక్కడయినా కాని సిక్కు మతానికి చెందినవారు ఇతరులచేత అణిచి వెయ్యబడుతున్నారంటే ఎవరయినా నమ్మగలరా? పంజాబులో వీరి శాతం 58 అని చెప్పబడుతుంది. అంటే 48 శాతం ఇతరులు ఉన్నారన్నమాట. విరికి ఏ ఉన్నతోద్యోగమూ రాకూడదనటం సమంజసంగా ఉంటుందా? అసలు 48 శాతంవారిని అల్పసంఖ్యాకులంటే ఎంతదాకా సముచితంగా ఉంటుంది. భారతదేశంలో సిక్కు మతానికి చెందినవారు అల్పసంఖ్యాకులయితే వారి రాష్ట్రంలో ఉన్న తక్కిన మతాలవారు మాత్రం అల్పసంఖ్యాకులు కారా? అకాలీల వైఖరి ఏ మాత్రం సరసంగా లేదని అనక తప్పదు. భారతదేశంలో కొన్ని అల్పసంఖ్యాక వర్గాలవారి వైఖరులు ఇలాగే ఉంటూ ఉంటాయి భాష, ప్రాంతం, మతం. ఈ మూడూ దేశాన్ని ఇంకా తీవ్రంగా పీడిస్తున్న సమస్యలకి మూలకారణాలుగా ఉంటున్నాయి.

భారత—చైనాల అభివృద్ధి తీరు

1978లో భారతదేశం యొక్క తలసరి ఆదాయం సుమారు 183 డాలరులు ఉంటుందని ప్రపంచ బాంకువారు అంచనా వేశారు. అప్పుడు చీనా తలసరి ఆదాయం 460 డాలరులు ఉంటుందని వారు అన్నారు. 1980లో భారతదేశం తలసరి ఆదాయం 240 డాలరులు ఉంటే చీనా తలసరి ఆదాయం 290 డాలరులు ఉందని ప్రపంచ బాంకువారు అంటున్నారు! ఈ అంకెలని పట్టి చీనా ఆదాయం పెరిగిపోతోందని అయినా అనుకోవాలి లేకపోతే పాత, కొత్త లెక్కలన్ని తప్పని అయినా భావించాలి. వీటిని అనుశీలించి తప్పొప్పులు నిర్ణయించటం కష్టం. కాని, ఇతర వివరాలు కొన్నిటి గమనించవచ్చు. భారతదేశంలో చదవటం, రాయటం వచ్చినవారి శాతం 36 అయితే చీనాలో వీరి శాతం 66 ఉందిట ఆ దేశంలో "సెకండరి స్కూల్"లలో చదువుకునేవారి శాతం 79 అయితే భారతదేశంలో ఇటువంటి వారి శాతం 27 అని చెప్పబడుతోంది. కాని, ఉన్నత విద్యాభ్యాసం చేసేవారి శాతాల వివరాలు ఇలాగ ఉన్నాయి: భారతదేశం 8, చీనా 1

చీనాలో ఆహారధాన్యం పంటలు తగినంతగా లేవని ఆ దేశం చేసుకునే దిగుమతులు సూచిస్తాయి. ఈ వ్యాఖ్యతో కొందరు ఏకీభవించటం లేదు. చీనాలో బాగా పేదలుగా పరిగణింపబడేవారికి ధాన్య రూపంలో సహాయం లభిస్తుంది కనుక, భారతదేశంలో ఇటువంటి సహాయం లేదు కాబట్టి ఇక్కడే పేదరికం, ఆహారధాన్యాల కొరత ఎక్కువ అని ఇటువంటివారు అంటారు. చీనాలో భారతదేశంలోకన్నా 20 శాతం(సగటున)అధికంగా కాలరీలు కల భోజనం లభిస్తోందిట. 1979లో భారతదేశం రవాణా, యంత్ర సామగ్రి ఎగుమతులని 8 శాతం దాకా సాధించగలిగితే చీనా 3 శాతం మాత్రమే (ఈ రంగంలో) సాధించగలిగింది. దీనికి కారణం భారతదేశంలో వివిధ అంతర్జాతీయ వాణిజ్య సంస్థలు నెలకొని ఉండటమే కావచ్చు. ఏది ఏమయినప్పటికీ చీనా, భారతదేశం ప్రపంచంలో

ప్రాథమిక విద్యా స్థాయిలో వార్షిక పరీక్షలుండవా?

ప్రాథమిక పాఠశాలల్లో విద్య పూర్తి కాకుండా విద్యార్థులు మధ్యలోనే పాఠశాలలను విడిచిపెట్టడం నానాటికీ అధికమవుతున్న దుష్ట్యవస్థ ప్రస్తుతం అనుసరిస్తున్న సంవత్సరాంతపు నిలిపివేత పరీక్షల స్థానే 8వ తరగతి వరకు విద్యార్థులను సంవత్సర కాలమంతా పరిశీలించడానికి తక్షణ చర్యలు గైకొనాలని ఇటీవల కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ రాష్ట్రాలను కోరింది.

సంవత్సరంలో ఎప్పటికప్పుడు విద్యార్థులను సమీక్షించడం వల్ల పాఠశాలల్లో మెరుగుపర్చబడిన బోధనా పద్ధతులను ప్రవేశపెట్టడానికి అవకాశం ఉంటుందని ఆ శాఖ వివరించింది. అంతే కాక, విద్యార్థుల పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి ఆ విధానం తోడ్పడుతుందని విద్యా మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది.

కొన్ని వాస్తవాలు

ఇటీవలి కాలంలో ప్రాథమిక విద్యా స్థాయిలో విద్యార్థులను చేర్చుకోవడం ఎక్కువగా ఉంటున్న కారణంగా, ఆరవ సంవత్సర ప్రణాళికా కాలంలో ప్రాథమిక స్థాయిలో 6నుంచి 11 సంవత్సరాల వయో వర్గాలలో 75 శాతం పిల్లలను, మాధ్యమిక పాఠశాల స్థాయిలో 11 నుంచి 14 సంవత్సరాల వయసు కల పిల్లలలో 50శాతం మందిని విద్యావంతులుగాచేయడం లక్ష్యంగా నిర్ణయించబడింది.

5వ తరగతిని చేరుకొనేలోగా 64 శాతం, 8వ తరగతిని చేరుకొనేలోగా 77 శాతం విద్యార్థులు పాఠశాలల నుంచి నిష్క్రమిస్తున్నట్టు కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ అందజేసిన తాజా లెక్కలు తెలుపుతున్నాయి.

దేశంలో 6 నుంచి 14 సంవత్సరాల వయసు కల పిల్లలలో సుమారు 5 కోట్ల మంది పాఠశాలకు అతీతంగా ఉంటున్నారు. వారిలో పాఠశాలలనువిడిచిపెట్టిన వారు, లేదా పాఠశాలల్లో చేరని వారు కలిపి మొత్తం 71శాతం బాలికలు ఉన్నారు. చదువు పూర్తి కాకుండా మధ్యలో పాఠశాలలను విడిచి వెళ్లేవారిలో ఎక్కువగా పేద కుటుంబాలకు చెందిన బాలికలు ఉంటున్నారు.

ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, జమ్మూ—కాశ్మీర్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో సుమారు 50 శాతం విద్యార్థులు పాఠశాలల నుంచి మధ్యలో నిష్క్రమిస్తున్నారు. కేరళలో 6 శాతం విద్యార్థులు మాత్రం చదువు పూర్తి కాకుండా పాఠశాలలను విడిచి పెట్టడం జరుగుతున్నది.

ఒక వైపు ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశం పొందుతున్న పిల్లల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, మరొక వైపు అత్యధిక సంఖ్యాకులు విద్య పూర్తి చేయకుండా పాఠశాలలకు స్వస్తి చెప్పడం వల్ల ఆశించిన లక్ష్యాలు సాధించడానికి వీలు పడడం లేదు.

తల్లి దండ్రుల ఆర్థిక ఇబ్బందులు, అజ్ఞానం, నిర్లక్ష్యం, స్త్రీ విద్య పట్ల సమాజ వ్యతిరేక వైఖరి ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులు మధ్యలో చదువు ఆపివేయడానికి ముఖ్య కారణాలు.

దేశంలో పాంత భవనాలు లేని పాఠశాలలు ప్రస్తుతం దేశంలో 41వేల 286 ఉన్నాయి.

అనేక పాఠశాలల్లో విద్యార్థులు కూర్చొనడానికి బల్లలు గాని, బెంచీలు గాని సమకూర్చని పాఠశాలలు అధిక సంఖ్యలో ఉన్నాయి. సరైన గాలి, వెలుతురు లేని చిన్న చిన్న గదులలో ఎక్కువ మంది విద్యార్థులను ఉంచడం వల్ల విద్యార్థులలో క్రమశిక్షణ లోపించడమే కాక, ఉపాధ్యాయులు బోధించిన విషయాలు విద్యార్థులకు అవగతం కావడం లేదు.

ఉపాధ్యాయులు లేని పాఠశాలలు ప్రస్తుతం దేశంలో 2937 ఉన్నాయి. ప్రాథమిక పాఠశాల స్థాయిలో సక్రమంగా శిక్షణ పొందని, లేదా పూర్తిగా శిక్షణపొందని ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్నారు. ఒకే ఉపాధ్యాయుడు ఉన్న పాఠశాలల్లో అన్ని తరగతుల విద్యార్థులకు బోధించడం కష్టమవుతున్నది. ఉపాధ్యాయులకు బోధనా విధానాల గురించి సలహాలు ఇవ్వడానికి, వారు విధులను నిర్వర్తిస్తున్న తీరును పర్యవేక్షించడానికి తగినంతగా సిబ్బంది లేరు.

ప్రాథమిక విద్యా స్థాయిలో పిల్లల ఆలోచనా శక్తికి అనుగుణంగా ఆయా తరగతులకు పాఠ్యాంశాలు లేకపోవడం వల్ల విద్యార్థులు బోధించిన విషయాలను గ్రహించలేని స్థితిలకి ఉంటున్నారు.

ప్రోత్సాహక చర్యలు

ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లోని విద్యార్థులను ప్రోత్సహించడానికి కొన్ని రాష్ట్రప్రభుత్వాలు పిల్లలకు దుస్తులు, పుస్తకాలు, పలకలు, వ్రాత పరికరాలు, మొదలైనవి ఉచితంగా సరఫరాచేస్తున్నాయి. ఇటీవల తమిళనాడు ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్నభోజన కార్యక్రమం ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆ కార్యక్రమం వచ్చే నవంబరు 1వ తేదీ నుంచి అమలుపర్చబడుతుంది.

అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టవలసి ఉంది. ప్రాథమిక, మాధ్యమిక స్థాయిలో ప్రతితరగతిలోను ఎక్కువ మార్కులు సముపార్జించుకొనే విద్యార్థులకు నగదు, వస్తురూపాలలో బహుమతులను ఇవ్వవలసి ఉంది.

విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహించి విద్య ప్రమాణాలు తక్కువగా ఉన్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ఏర్పాటుచేయాలి. ఉపాధ్యాయులలో తరచు తల్లిదండ్రులనుసందర్శించి పాఠశాలల్లో పిల్లలు ప్రవర్తిస్తున్న తీరును వివరించి లోపాలను సరిదిద్దడానికి చర్యలు తీసుకొనమని కోరాలి.

వార్షిక పరీక్షల స్థానే ఇప్పుడు ప్రవేశపెట్టే సంవత్సర కాల సమీక్షా పద్ధతిని అతి జాగ్రత్తగా అమలు పర్చవలసి ఉంది. ఉపాధ్యాయులకు పునశ్చరణ శిక్షణ కార్యక్రమాలను నిర్వాటు చేసి వారిని శిక్షితులుగా చేసినప్పుడే ఈ నూతన ప్రయోగం విజయప్రదం కావడానికి అవకాశాలున్నాయి.

రావుల శ్రీరామచంద్రమూర్తి

నన్నయ్య కవితా శిల్పం

ఆంధ్రుల ఆదికవి నన్నయ— అంతకు ముందు కవిత్వంలేదనికాదు—ఉన్నది. చాలా వున్నది. తత్వాలుగా, కథలుగా, గాథలుగా, పాటలుగా, పదాలుగా ఆ నోటా ఆ నోటా పారంపర్యంగా మస్తూ వున్నది. గ్రంథస్థం కాలేదు. దానికి ఒక నిర్దిష్టమైన దారి ఏర్పాటు చేశాడు నన్నయ్య. పట్టాల మీద నడిపించే అవకాశం కల్పించాడు. అది సవ్యాన నర్తనలుగా సాగిపోతోంది అవిచ్ఛిన్నంగా.

ఆయన వ్రాసింది స్వతంత్ర రచనా అంటే కాదు— న్యాస భారతానికి తెనుగు అనువాదం. అది రెండున్నర పర్వాలు. అయితే ఏం? స్వతంత్ర రచన కన్న మిన్నగా దాన్ని తీర్చి దిద్దాడు. సంస్కృత పదాలు విరిచిగా వాడినా తెనుగుదనం పోనియ లేదు. పైగా అందలి పాత్రలందరూ తెనుగు వారేనా అన్నంత చక్కగా చిత్రించాడు.

ఆయన చేసిన వర్ణనలో తెనుగువాడు తొంగి చూస్తుంది. తెనుగుదనం గుబాలిస్తుంది. తెనుగు నాటి సామెతలు, పలుకుబళ్లు అనాయాసంగా దొర్లుకు పోతాయి. తెనుగువారి ఆచార వ్యవహారాల సందర్భానుసారంగా పాదగడంలో దిట్ట నన్నయ.

ఆ రోజుల్లో సంస్కృత కవిత్వమే కవిత్వం. తెనుగు కవిత్వం కవిత్వమే కాదు. భారతాన్ని తెనుగు చెయ్యమన్నాడు రాజరాజ నరేంద్రుడు. తెనుగు చెయ్యటం అంటే తెనుగుదనం రావాలి కదా? కథా కథనం చెడ కూడదు. మూలంలోని పాత్రలకు హాని కలుగ కూడదు. అది చాలా కష్టసాధ్యమైన పని. అది నన్నయ మనీషి మాత్రమే చేయగలడు. అది రాజుకు తెలుసు. అందుకనే ఆ పని ఆయనకు పురమాయించాడు రాజు. అది నాటికీ నేటికీ నన్నయ కీర్తి పతాకగా నిలిచిపోయినది ఆంధ్ర సాహిత్య వీధిలో.

భగీరథుడు గంగను దింపి తీసుకొచ్చాడు భూమి మీదకు. నన్నయ భగీరథుడు. తెనుగు కవిత్వం గంగను గీర్వాణోన్నత శిఖరాల నుంచి దింపి తెనుగు మాగాణి మీదకు తీసుకొచ్చాడు. ఆ పని పవిత్ర గంగా జలంతో తడిసిన తెనుగు భూమిని సాగు చేసి వేనకు వేలు తెనుగు కవి కృషీవలులు తెనుగు కవిత్వపు పంటలు పండించి, కావ్య ప్రబంధ నాటకాది రచనలను గాదులకెక్కించి, తెనుగు రసజ్ఞకోటికి హాసాపోర లోపం లేకుండా చేశారు. తెనుగు పలుకుబడిలోని రుచులను అందరికీ పంచి పెట్టారు.

తెనుగు నాట మనుకు వినిపించే ధర్మసూక్తులను తేటతెనుగు మాటలలో చెప్పగల నేర్పరి నన్నయ కవీంద్రుడు. ఈ పద్యం చూడండి—

ఎట్టిసాధ్యులకును బుట్టినయిండ్లను
బెద్ద కాలమునికి తద్దతగదు
పతులకడన యునికి పతులకుధర్మువు
పతులలేడన గడయు బతులనూనె

దీని పోలిక మేమన పద్యాల్లో మనకు కనిపిస్తుంది. ఈ విధంగా ఎందరు శతకకవులకు నన్నయ మార్గదర్శకుడయ్యాడో!

నన్నయ పద్యాల్లో తెనుగు పదాలు సంస్కృత పదాలతో పాలలో పంచదారలా కలిసి పరమాన్న రుచిని ప్రసాదిస్తాయి. యోజన గంధి వర్ణన పరిశీలించండి—

దాని శరీర సౌరభము దాని విలోల
విలోకనంబులున్
దాని మనోహరాకృతియు దాని శుచి
స్మితవక్త్ర కాంతియున్
దాని విలాసముం గడుము దంబున
జూచి మనోజబాణసం
తానహతాత్ములై నృపతిదానికి
నిట్టనియెంబ్రియంబునన్

తరువాతి కవులనేకులు దీన్ని అనుకరించారు. ఈ విధంగా ఆదికవి అనేకమైన చక్కని పదపల్లు తెనుగు సాహిత్యంలో ఏర్పరచి పోయారు.

అరటి పండు వలిచి చేతిలో పెట్టినట్టు పద్యాన్ని భావ యుక్తంగా సరళ శుభగంగా నడపగల నన్నయ మనీషి అతి గంభీరమైన సుదీర్ఘ సంస్కృత సమాసాలతో ఆదినుండి అంతం వరకు ఒక్క గుక్కలో పద్యాన్ని పరుగెత్తించగలరు కూడా. అయితే వారి కవిత్వాన్ని మొత్తం మీద తిలకిస్తే, ప్రసన్న కథా కవితార్థమై సుధామధురమై, ప్రసాదగుణ సంయుక్తమయి, కంటస్థం చేయుటకు ఉపయుక్తమయి ఉంటుంది.

నన్నయగారి ఈ కింది పద్యాలు తెనుగు నాట ప్రతినోటా వినిపిస్తూ వుంటాయి—

"నలదమయంతు లిద్దరు మనః
ప్రభవానల బాధ్యమానలై
పలికిరి దీర్ఘవాస రనిశంతి
విలసన్నవ నందనంబులన్
నలినదళంబులన్ మృదు మృణాల
ముల్ మున సారపాంసులం
దలరుల శయ్యలన్ నవిలధారల
చందన చారు చర్చలన్
శారద రాత్రులు జ్వల సత్తర
తారక హార సంకులన్
జారుతరంబులయ్యె నికనన్నువ
కైరవ గంధ బంధురో
దారసమీర సౌరభము దాల్చి
సుధాంశువికీర్యమాణన్
ర్వూర వరాగ పాందురుచి పురము
లంబరి పూరితంబులై"

ఇది నన్నయగారి అభిరళ పద్యం. ఈ వర్ణన వారి కవిత్వానికే చెల్లుతుంది. ప్రతి పద సముచితంగా — ఇది తెనుగు భారతి ఎగురవేసిన నన్నయ కీర్తి పతాక,

— డా శంకర శ్రీరామారావు.

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

22వ సర్గ

పనలేన కృతప్పేతుః
పాగరే మకరాలయే
శుశుభే సుభగ శ్రీమాన్
స్వాతిపథ ఇవాంబరే 70

అయిదుదినాలలో వానరవీరుల సహాయముతో శతయోజన విస్తీర్ణమైన సముద్రముపై నలుడు నిర్మించిన సేతువు అకాశముపై పాలపుంతలాగా శోభించింది.

సూర్యాది గ్రహసంచారమార్గాలు దక్షిణ ఉత్తర-మధ్యమములని కొన్ని నక్షత్రాలనుసరించి మూడు వర్గాలు వాటిలో హస్త చిత్ర స్వాతి. అనే యీమూడునక్షత్రాలననుసరించి గ్రహసంచారయోగ్యమైనమార్గానికి మధ్యమ మార్గం అని వాయుపురాణంచెప్తూన్నది.

నడుమింటదమనకు కటికచీకటిలో సూత్రపట్టులాకనిపించేచుక్కలగ్రావను 'పాలపుంత' అని అనడం లోక ప్రసిద్ధం-దానినిబట్టి నేను పాలపుంత' అని వ్రాశాను)

తతో దేవా స్సగంధర్వాః
సిద్ధాశ్చ పరమర్షయః
ఆగమ్య గగనేతస్థుః

ద్రష్టుకామాస్త దద్భుతమ్ 71

తరువాత, గంధర్వాదులతో దేవతలు సిద్ధులు పరమర్షులు మూకమూకలుగావచ్చి ఆశ్చర్యకరమైన ఆ సేతువును చూడాలనేకోరికతో అకాశాని నిల్చున్నారు

దశయోజన విస్తీర్ణం
శతయోజన మాయతం
దదృశుర్దేవ గంధర్వా
నలసేతుం సుదుష్కరమ్ 72

అనితర కార్యమూ అశ్చర్యకరమూ అయిన ఆ సేతువు పదియోజనాల వెడల్పు నూరుయోజనాల నిడివిగలది.

[సశేషం]

మనసినిమాలు

"యూపం" వేరు....

మన సినిమాలో హీరో, హీరోయిన్లు అమెరికా వెళ్ళివస్తారు పారిస్ దుస్తులు ధరిస్తారు భారతీయసంస్కృతిని మర్చిపోతారు కాని మాటలలో పాటలలో "నీ యివ్వ" "నీ సిగతరగ" "మేకరే మేకి లోకారే లోకా" అనేపదాలను మర్చిపోరు.

—కవలంకి కందిరాదేవి ఏలూరు.

(మనసినిమాలు అరికిక్కింది ప్రచురించిన లేఖలు వ్రాసినవారికి ఒక నెల రోజులపాటు ఆంధ్రపత్రిక దినపత్రిక పంపుతాము.)

తేళులు

విమర్శ లేవి?

ఆర్యా ఆంధ్రపత్రికలో 8-9-82 లేఖలలో శ్రీ పగడాల రామస్వామి బిడ్రగుంట వారు మాల మాదిగలు ఏయ్యం అందు కోవాలని. మాలమాదిగ సంఘాలు రద్దు చేయాలని అన్నారు అయితే రామస్వామిగారు. మేము లోగడ చేసే అనేక ప్రకటనలు చూసి ఉండలేదో ఏమో అనిపిస్తుంది. అగ్రవర్ణాలవారు జీవిత వలస కాదుగాని మాలోని ఒక భాగస్తులైన మాల వలస రిజర్వేషన్ సదుపాయములు పూజ్య శ్రీ డా॥ అంబేద్కర్ గారు రాజ్యాంగములో నిర్ణయించిన సదుపాయములు ప్రభుత్వము వారు అసమర్థత వలన మేము ఇచ్చిన లెక్కల అవకాశం లేంతో వెనుకబడి ఉన్నాము ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 9 జిల్లా పరిషత్ చైర్మెన్ రిజర్వుడు అభ్యర్థులు మాలల షెడ్యూల్డు కులములో 68 శాతం ఉన్న మాదుగులు ఇతరులు మాదిగేతరులను ప్రభుత్వం వారు కేవలం ఓట్ల కోసము ఉపయోగించుకోవడమే కాని వారి జాతి అభివృద్ధి కోరి జన ప్రాతి పదికపై పిల్లకేటాయించడం లేదు మేకలకు తోడేళ్ళ కాపలా వలన జరిగేదేమిటో తెలియదా?

ఉన్యాయానికి గురి అయిన వారికి హరిజనులని గాంధిగారిచ్చిన ముద్దు పేరు మాత్రమే మన ప్రభుత్వం ఇతరైనను ఈ లేదాలను సరియైన జవగాహనతో విద్య ఆర్థిక రాజకీయ సాంఘిక సమానమునకు వారి వారి జన ప్రాతిపదికపై అమలు జరుపుట వెనుకబడిన వారిని గమనించి చేయాలి నివ్వడం ప్రభుత్వ బాధ్యతగా గుర్తించాలి

మాలమాదిగలు అనాధిగా ఉన్నవా అని వ్రాశారు. మాలలకైతె ఏమో కాని అరుంధతీయులు కులం మాత్రం స్వచ్ఛమైన గొప్పదియైన చరిత్ర వంత మహా పవిత్రమయింది. అరుంధతి పతివ్రతము కూడా వివాహ సమయమున కూడ పురోహితులు చూపుతారు ఇది కూడా ఇప్పుడు ఏర్పడిన దేనా? గత చరిత్ర తెలిసి మాట్లాడ్డం మంచిది

క్షత్రియ వైశ్య బ్రాహ్మణ నాయిబ్రాహ్మణ సంఘాలు లేవా? —లేవా వీటిపై మీ విమర్శ లేవీ?

— తెన్నేటి పుష్పారాజు తాడేపల్లి తాలూకా అరుంధతీయ మాదిగ సేవా సంఘం అధ్యక్షులు పెంటపాడు (ప గో)

మనవి

ఆర్యా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వి. హనుమంతరావు గారు యిటీవల 12 సూత్రాల కార్యక్రమం అని నూతనంగా అభ్యుదయ ప్రణాళిక రూపొందించినట్లుగా వార్తా పత్రికలలో వార్తలు వచ్చాయి. కాని ఆ పత్రికలు అంశాలు ఏవిటో వివరించలేదు

కి శే సంజయ్‌గాంధీ 5 సూత్రాల పథకం జాతీయస్థాయిలో రూపొందింది దీనికే రాష్ట్రంలో ఆదరణ లేకుండా పోతుంది. దీని పట్ల కార్యకర్తలు రాను రాను అసంతృప్తి ప్రదర్శిస్తున్నారు.

అదే సంజయ్ పంచసూత్రాల్ని విజయవంతంగా అమలు జరిపిన తరువాతే మరొక అభ్యుదయసూత్రాల్ని రూపొంది చాలని మనవి.

— నామని ఆలోక్‌కుమార్ కన్వీనర్ పట్టణ యువజన కాంగ్రెసు అ॥ సూర్యాపేట.

రాష్ట్ర ప్రతిష్ఠ

ఆర్యా, ఇంతవరకూ ఏ రాష్ట్రం లోనూ లేని ప్రత్యేకత మన రాష్ట్రంలో కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది. అదేమటంటే మన రాష్ట్రవాసులకు హైకమాండ్ వద్ద కనీసగౌరవం కూడా లేదు ఇప్పటి వరకు ముఖ్యమంత్రులుగా పని చేసిన, ముగ్గురూ మనరాష్ట్రపరువు పతిష్ఠనూ ఢిల్లీలో ఉన్న "యమునా నదిలో" కలిపేశారు అయినా అంత మెజారిటీ ఉన్నా ఈ రాష్ట్రంలో ఇంత రాజకీయ అస్థిరత ఏర్పడడానికి కారకులెవ్వరూ? ఈ రాష్ట్ర ప్రజలు చేసికొన్న పాపమా? ఆత్మార్పణచేసి అమరజీవిగా అయి, ఆంధ్రరాష్ట్రమునకై పోరాడి ముగురు కృషి చేసిన పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగము చేసినది ఇందుకా?

— కే. వి. కే. రామారావు వీరవాసరం—534245

మనవి

ఆర్యా 19-9-1982 ఆదివారం ఆంధ్రపత్రికలో ప్రచురించిన మనవి సమస్యల పోటీలో నాల్గవ బహుమతి పొందిన శ్రీమతి మల్లాది సుబ్బలక్ష్మిగారు ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ కార్యదర్శులు అనిరి అయినట్లయితే ఆమె పోటీలో నుదుట బొట్టుతో ఉండటం అనేదం జనముగా లేదు హేతువాది అయితే ఆచారాలు పాటించకుండా గమనించి మనవి

— కాశా శ్రీనివాస్, తండ్రి దళరమణుడు. వీరవాసరం-533194

దినఫలం

21-10-1982 గురువారం
శక సం॥ 1904 ఆశ్వయుజం. 29

* మేషం: ధనసంబంధంగా ఎమాత్రం యిబ్బందులురావు. వ్యవహారసంబంధమైన యిబ్బందిఏదో రానున్నది. వ్యాపారంలోలోపంలేదు అయినా యత్నలోపంపనియరాదు
* వృషభం: ప్రతిభకు తగినఅవకాశాలుచిక్కుతాయి వ్యాపారానికిసంబంధించిన అవకాశాలుచిక్కుతాయి అధికాదాయలఆకర్షణ లభిస్తుంది. అదాయలోపంలేదు ఒకానొకవిషయం సాయంకాలానికి చాలమంచికి పరిష్కరింపబడుతుంది
* మిథునం: సులభంగా ఒకానొక కార్యం నెరవేరగలదు బంధుమూలక మేలేదో జరుగుతుంది మిత్రులుదాపు సకురానున్నారు రాజకీయంగా మేలైన దినం.
* కర్కాటకం: సాయంకాలానికి ఒకానొక వ్యవహారవిషయం తేలిపోగలదు అనుకూలంకాగలదు. ప్రకారంగంలో పేరులభిస్తుంది రాజకీయంగా మేలుచేకూరుతుంది.
* సింహం: రాజకీయంగా యత్న కార్యసిద్ధి వ్యవహారరీత్యా మీ ప్రయత్నాలుఫలిస్తాయి. ప్రముఖులనుకలిసికోనున్నారు ఆదాయమందు వృద్ధి కనిపిస్తుంది
* కన్య: ఎదిరాదో ఎదిలేదో అనిరణదినం మీకు సంక్రమింపనున్నది. దూరదేశాలనుండి ముఖ్యవిషయాలు తెలిసికోగలరు అప్పులూ వసూలు కాగలవు
* తుల: అనవసర వ్యవహారాలలో తలమార్చగల గ్రహస్థితిలున్నది. శరీరారోగ్యంమాడా లోపంపచ్చు మాటకు విలువ పెరుగటం సంభవం
* వృశ్చికం: ఇంట శుభకార్యవ్యవహారాలనుగూర్చి చర్చించటంజరుగుతుంది ఒకానొక వ్యవహారవిషయంలో మీకు మేలుచేకూరనున్నది
* ధనుస్సు: ప్రకారంగంలో మీకు కీర్తిరానున్నది. సభాకార్యక్రమంలో చాలమంది తోడ్పాటుగలదు సత్రతిశాయంగా కీర్తిప్రతిష్ఠలు అతిశయిం
* మకరం: సాహితీరంగంలో మీ ప్రతిభరాణించగలదు ముఖ్యసమస్యలు పరిష్కారంకాగలదు
* కుంభం: అవసరాలకుకావలసినంత ధనం సమకూరనున్నది. ప్రాప్తం సిద్ధ ప్రయత్నాలు అనుకూలంగా కూడారాగలవు. "గమనలంపోవడపాటలు చేసేవారికి మేలున్నది
* మీనం: ఉంతకుప్రాప్తం రాజకీయంగా సభాసంబంధంగా వృత్తి మూలంగాచేసినప్రయత్నాలుఫలిస్తాయి. విద్యాసంకోచనత్యారంగయ్యాలు

పరిచయం

పంతం పద్మనాభం

కార్యదక్షత, త్యాగశీలం గల విలువైన వ్యక్తి తూర్పుగోదావరిజిల్లా పరిషత్ అధ్యక్షులైన శ్రీ పంతం పద్మనాభం. అసంఖ్యాకులైన వీరి అభిమానులు అప్యాయంగా వీరిని 'పంటి బాబు' అని పిలుస్తారు. రైతాంగానికి చెందిన వారు శ్రీ పంటిబాబు. జననం 1935లో. జన్మస్థలం తూర్పుగోదావరి జిల్లాలోని గెడ్డనాపల్లి గ్రామం.

ఒక దశాబ్దం గెడ్డనాపల్లి గ్రామ పంచాయతీ అధ్యక్షులుగా వ్యవహరించి వారు ఆ గ్రామాన్ని సర్వతో ముఖ వికాస కేంద్రంగా రూపొందించారు. 1962—1967 మధ్య పెద్దాపురం నియోజక వర్గానికి, 1972 నుండి నేటి వరకు జగ్గంపేట నియోజక వర్గానికి రాష్ట్ర విధాన సభలో వీరు ప్రజా ప్రతినిధి. వీరు నూటికి నూరుపాళ్ళు ప్రజల మనిషి. వీరు అచ్చికంగా ప్రత్తిపాడు, సింగవరం గ్రామంలోని 200 ఎకరాల తమ భూమిని గిరిజనులకు పంచారు. పెద్దాపురం తాలూకా ఎస్. తిమ్మవరంలో స్వంత భూమి 100 ఎకరాలు హరిజనులకు వ్యవసాయ భూములుగా దానం చేశారు. కిల్లి పూడిలోని 8 ఎకరాల భూమి. దళిత వర్గాలకు ఇళ్ల స్థలాలుగా దానం చేశారు. ఆ గుడా నిర్మాణ సముదాయాలే 'పద్మనాభనగర్'.

పెద్దాపురం వెరకు రైతుల సంఘం అధ్యక్షునిగా, తూర్పుగోదావరి మార్క్‌ఫెడ్, పెద్దాపురం భూమి తనఖా బ్యాంకు, సహకార మార్క్‌ఫెడ్ సంస్థలకైర్మెన్‌గా, అంచనాల సంఘం, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ సభ్యునిగా విశేష కృషి సల్పారు. నేటి సంచాయతీ రాజ్య వ్యవస్థలో తూర్పుగోదావరిజిల్లా పరిషత్ అధ్యక్షులుగా వారు సంచాయతీరాజ్య వ్యవస్థను పటిష్ఠం చేసి తూర్పు గోదావరి

అమెరికా కెనడా ఓవర్‌సీస్‌లకు ప్రేమకోసం యాత్ర!

జలకన్య
"స్నేహానంద"



[నిన్న టి సంచిక తరువాయి]
14

జోసెఫ్‌నూ, నన్నూ ఆడుకోమని ప్రోత్సహించుతూ ఉండేది.

స్విమ్మింగ్ పూల్‌లో యీదటం నేర్పించింది. బోటీ మీద స్వారీ చేయటం నేర్పించింది.

గార్డెన్‌లో దాగుడు మూతలాడేవాళ్ళం ముగ్గురూ మూను నేను. వాళ్ళిద్దర్లో ఉన్న తన్మయతనేపూ నందడిలో మరుమ్రోగేది వారి యిల్లు.

నాన్నీ అప్పుడప్పుడూ మా ఇంటికి వచ్చేది అమ్మా-నాన్నా ఎంతో మర్యాదచేసేవారు పలుగెత్తుకొని వెళ్ళి ఆమె ఎళ్ళో కూర్చొనేదాన్ని. వద్దంటున్న అమ్మను వారించి నన్ను మురిపెం చేస్తుండేది నాన్నీ

జోసెఫ్‌ని తీసుకురాలేదేమంటే రానన్నాడని చెప్పేది.

కొద్ది రోజులకే అమ్మా నాన్నీ ఎంతో సన్నిహితులయ్యారు ఇద్దరి పూర్వీకులూ ఉత్తర ఇటలీలోని జెనేవా పట్టణవాసులు ఎప్పుడూ కబుర్లలో మునిగిపోయేవారు వారు కబుర్లలో మునిగిపోతే కాలగమనం తెలిసేదికాదు. కాని ఎన్ని కబుర్లు చెప్పుకొంటున్నా కూడా నన్ను ఎళ్ళో కూర్చోపెటుకునో. కనీసం నా చేయి పట్టుకొని ఎదిలకుండానో ఉండిపోయేది నాన్నీ

స్కూలు చదువు ముగిసింది. నాన్నీకి నేనంటే అభిమానం పెరిగి పోతూ వచ్చింది. నాకు జోసెఫ్ అంటే ఆరాధనాభావం ప్రసూనం అవుతూ వచ్చింది ఎప్పుడు తన కోడలుగా నేను ఆమె ఇంటిలో అడుగు పెడతానో అని ఎదురు చూస్తూండేది నాన్నీ.

జోసెఫ్ నా ప్రేమకు ప్రతిస్పందిస్తున్నాడా లేదా అని నేనుగాని, నాన్నీ గానీ గమనించలేదు గమనించి ఉన్నట్లయితే నా జీవిత గమనమే మరో విధంగా ఉండి ఉండేది.

స్కూలు చదువు అవగానే జోసెఫ్ తల్లి ఎంత చెప్పినా వినకుండా నేవీ ట్రైనింగ్ కాలేజీలో చేరాడు

ఊరికే వుండలేక నేను నర్సు ట్రైనింగ్‌లో చేరాను

నర్సు యూనిఫారమ్‌లో నన్ను చూచి ఎంతో పొంగిపోయేది నాన్నీ.

నా నర్సు ట్రైనింగూ జోసెఫ్ నావీ శిక్షణ కోర్సు పూర్తి అయ్యాయి. మా ఇద్దరి పెళ్ళి చేద్దామని తొందర పెట్టసాగింది. నాన్నీ.

అమ్మా నాన్న ఏమి అభ్యంతరం పెట్టలేదు

జోసెఫ్ నేవీ శిక్షణ పూర్తయాక కూడా ఇంటికి రాలేదు

అనేకసార్లు ఫోన్ చేసి చూసింది నాన్నీ

ఓవరకు స్వయంగా కొడుకు దగ్గరకు వెళ్ళి. దగ్గరవుండి వెంటబెట్టుకొని తీసికొని వచ్చింది నాన్నీ

ఆమె ఎంతో బలవంతం చేస్తేకాని జోసెఫ్ ఆమె వెంట రాలేనన్న సంగతి మా కెవరూ తెలియనివ్వలేదు నాన్నీ

సేవికాలపు తొలిరోజులలో ఓ ముహూర్తంలో రంగురంగు వైభోగంగా చర్చిలో మా పెండ్లి జరిగింది నాన్నీ రోల్స్‌రాయిస్ కారులో హనీమూన్‌కి ఇరువురూ మధ్యలో మజిలీలు చేసికొంటూ శాన్‌ఫ్రాన్సిస్‌కో చేరుకొన్నాము

+ + + + +

చిన్ననాటి నుంచి ఎవరిని నా మనసులో అరాధిస్తూ వచ్చానో తరం లోని అణువణువూ ఎవరి ప్రేమకై పరితపిస్తూ వచ్చిందో ఎవరి హృదయ ప్రతి స్పందన కొరకై పరితపిస్తూ వచ్చానో ఆ జోసెఫ్ నా పాడియాన అనే భావన నన్ను పులకరింప చేసింది ఆ కొన్ని క్షణాలు నా జీవితంలో మధుర మైనవి ఎదైనా ఊహించటంలో ఉన్న ఆనందం అనుభవించటంలో ఉండదంటారు కాని ఊహించుకొని ఊహించుకొని ఆపించిపోయిన మధుర స్వప్నము నిజమవబోతున్నపు డానందానికిలోనే ముంటుంది ?

శాన్‌ఫ్రాన్సిస్కోలో నావల్ బేస్‌లోని క్వార్టర్సులో ఒక స్నేహితుని ఇంటికి తీసికొని వెళ్ళాడు

ఆ రాత్రి వెడ్డింగ్ సెలిబ్రేషన్ జరుపుకుందామని తొందర చేశారు జోసెఫ్ స్నేహితులు జోసెఫ్ కూడా సరేనన్నాడు.

ఊరి బయట గెస్ట్ హౌస్‌లో 'గాలా పార్టీ' ఏర్పాటు చేసారు.

నావీలో పనిచేసేవారు విచ్చలవిడితనాన్నీ వికారపు చేష్టలనూ విని ఉన్నాను కాని చూడటానికంత జుగుప్సాకరంగా ఉంటాయని మాత్రం ఊహించుకోలేకపోయాను.

దుస్తులు ప్రవరనలో నేకాక ఏ విషయంలోను మగవారి తీసిపోని మగువలు హాప్ లీ ఎస్. డి. మరువానా, హాటీప్ కావలసినంతగా పరవళ్ళు అవుతూ ఉంటే భూమిమీద మానవుల మధ్య ఉన్నట్లుకాక. ఏదో ఎప్పుడూ వినని కనని ఊహి దని నరక లోకంలోలికి వెళ్ళినట్లు అనుభూతి కలిగింది

ఎంత ప్రవరనలో ఒళ్ళు తెలియని మనుషులమధ్య కలిసిపోయిన నా జోసెఫ్ ఎవరో కొత్త వ్యక్తిగా కనపడసాగాడు పక్కి పక్కిగా ఒదిగి కారీ రూములో ఉరిన నన్ను ఎవరూ పట్టించుకోలేదు అదీ ఒక పెలే అనుకొన్నాను లేకపోతే వారి మధ్యలో నన్నెవరైనా లాగుకొని వెళ్ళి పట్టుకుంటే ఎలా ప్రవరించాలో. ఏమి చేయాలో నాకే తెలియని స్థితిలో ఉన్నాను.

క్రమంగా పార్టీలో జోరు హెచ్చింది వికారపు చేష్టలలో విచ్చలవిడి తనం పాలు ఎక్కువయి పనోధిం పాలు తగ్గింది.

| ఇంకా వుంది |

నాకు వచ్చిన సన్నివేశం రచనను పంపేవారు:
జతపరచవలసిన కూపన్
.....కి తిరిగి పంపాలి.....

నాకు వచ్చిన సన్నివేశం
ఆంధ్రపత్రిక దినపత్రిక

పేరు .....
చిరునామా .....
పిన్ .....

ఉపాధ్యాయులలో కులతత్వం, ప్రస్తుత వ్యవస్థ పోవాలి : బందరు విద్యార్థి లోకం హెచ్చరిక

ప్రస్తుత పాఠ్యపుస్తకాలవల్ల జనరల్ నాలెడ్జి కల్గటంలేదు—ఉపాధ్యాయులల్లో కులతత్వం పోవాలని, సంపన్న కుటుంబాల పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం, సామాన్యులను అలక్ష్యం చేసే విధానం ఉపాధ్యాయులకి పోవాలి, పరిపాలనా వ్యవస్థ మారాలి, అవినీతి పోవాలి, స్వార్థపరత్వంఅరికట్టాలి, సినిమాలు భారతీయ సాంప్రదాయంగా ఉండాలి, శ్రద్ధగా చదివే వారిని అవమానించే పద్ధతి పోవాలి, దున్నుతులు, విద్యాలయాల్లో యూనిఫారాలు అవసరం'' ఈ మాటలు అంటున్నది ఉన్నత పాఠశాలలో 10వతరగతి చదివే బాలబాలికలు.

కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, పోస్టు గ్రాడ్యుయేషను విద్యార్థులలో జరిపిన ఇంటర్వ్యూల సారాంశం ఇలా ఉంది.

10వ తరగతి చదివే అనూరాధ ఒక వర్తకుని కుమార్తె— ''తాను సంస్కృతం కూడా చదివి, లాయరు చదువుతాను. ప్రస్తుత పరిపాలన పురోగతిలో లేదు— సినిమాలంటే ప్రత్యేక ఆసక్తి లేదు. పేద, గొప్ప లేదా లేకుండా విద్యార్థులకు యూనిఫారాలు అవసరం. స్కూళ్లలో ఒక పర్యాయం ఫీజులు వసూలు మళ్లా వసూలు చేయకూడదు. ప్రత్న పత్రాల వ్యవహారంలో అవినీతి పోవాలి. చదివే వారిని ఆటపట్టించి అవమానించకూడదు'' అంటున్నారు.

రక్షణ శాఖలో పనిచేసే ఉద్యోగి కుమార్తె శేషు కుమారి కూడా 10వ తరగతే, అయితే తాను పత్రికలు చదవను— ఆటల పట్ల ఆసక్తి ఉన్నా తమ విద్యాలయంలో ఆ అవకాశాలు లేవని, సినిమాలు భారతీయ సాంప్రదాయం ప్రతిబింబింపబడేట్లు చూడాలని, ఉన్న పుస్తకాలు సరిగా బోధిస్తే మేలు, కొత్తవి అవసరం లేదు అంటున్న ఈ విద్యార్థిని తాను డిగ్రీ పూర్తి చేసి అడ్వకేటు (లా.) కావాలని ఉందని, ప్రస్తుతం అంతటా ఆధ్రిత పక్షపాతం, అవినీతి పెరగడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.

పి. రాధికా కుమారి—ఒక ఉపాధ్యాయుని కుమార్తె. చదివేది 10వ తరగతి. చిత్ర లేఖనం పట్ల మక్కువ— ఎన్నో బహుమతులు కూడా ఈ కళలో అందుకున్నది. చిత్ర లేఖనంలో పి.హెచ్.డి. చేయాలన్న ధ్యేయం పెట్టుకుంది. సినిమాలు అలవాటు లేవట, పరీక్షలో ప్రాసే విద్యార్థులు జనాలు పత్రాలు జాగ్రత్తగా దిద్ది విద్యార్థులకు న్యాయం కల్గించాలంటున్నారు. పాఠ్య గ్రంథాలు పాఠశాలలు తెరిచే నాటికి సిద్ధంగా ఉండాలనే ఈ విద్యార్థిని ఇండోర్ గేమ్స్ ఆడుతుంటుంది. చిత్రలేఖనంలో 'బాపు' స్థాయికి ఎదగాలన్న పట్టుదల అగుపరిచింది. పేపర్లు అప్పుడప్పుడు చదువుతాను. రాజకీయాలు అల్లకల్లోలంగా ఉండి ప్రజలను గందరగోళ పరుస్తున్నాయి. ఎన్నికలు జరగాలి. ప్రస్తుత వ్యవస్థ మారాలంటున్నారు.

10వ తరగతి చదివే కె. రాధారాణి ఒక ప్రధానోపాధ్యాయుని కుమార్తె. తెలుగు, సంస్కృతం, ఆంగ్ల భాషల్లో ప్రవేశమున్నా, పత్రికలన్నా, రాజకీయాలన్నా తనకు ఇష్టం లేదంటుంది. విద్యాబోధన, పుస్తకాలు అంతా అయోమయంగా ఉంది. క్లాసుల్లో బోధన సరిగా జరగనందునే ట్రైవేట్లు ఎక్కువయ్యాయని, విద్యార్థుల్లో విద్యార్జన పట్ల ఆసక్తి పెంపొందించే విధంగా మార్పు రావాలంటున్న ఈ విద్యార్థిని తాను బి.ఇడి. చేసి టీచరు కావాలని ఉందని చెపుతోంది.

అదాయపు పన్ను ఆడిటరు కుమార్తె జి. ఇయిలక్ష్మి చదివేది 10వ తరగతి. ప్రస్తుత పుస్తకాలలో జనరల్ నాలెడ్జి కల్గటం లేదు. ఉపాధ్యాయుల్లో కుల తత్వం పోవాలని, గొప్పవారి పట్ల ఉపాధ్యాయులు పక్షపాతంతో వ్యవహరించి సామాన్యుల పిల్లల పట్ల వివక్షత చూపడం లాంటి విధానాలు పోవాలంటున్న ఈ బాలికకు సినిమా వ్యామోహం లేదు. స్వాంపుల సేకరణ ఉంది. నిస్వార్థ పరిపాలన రావాలని, స్వార్థ పరత్వం పోవాలన్న దృఢ అభిప్రాయం వ్యక్తం చేసింది.

కళాశాలల విద్యార్థిని, విద్యార్థుల భావాలు చూస్తే రాజకీయవాదుల ప్రవర్తన నమ్మరాని విధంగా ఉందంటున్నారు.

బి.కాం. తృతీయ సం. చదివే ఆదిలక్ష్మి— గాందేయతత్వం రాజకీయాల్లో రావాలంటున్నారు. కళాశాలల్లో యూనిఫారాలు అవసరం లేదు. ఉన్నత చదువులు చదవాలని ఉన్నా, ఆర్థిక శక్తి చాలదట. రింగ్, బాల్‌బాడ్మింటన్ ఛాంపియన్ కూడా అయినా జాబ్ చేయాలని ఉందట. పరిపాలన ప్రజలకుఉపయోగపడేట్లు, ఉండాలంటున్నారు.

పి. పద్మజ కూడా 3వ సం. బి.కాం. విద్యార్థిని. రాజకీయవాదులు చెప్పేవి ఆచరణలో పెట్టడం లేదు. ప్రస్తుత పరిపాలన లోపభూయిష్టంగా ఉంది. సామాన్య, మధ్య తరగతి ప్రజల గోడు ఎవరూ పట్టించుకోవడం లేదు. సినిమాలు యువతరానికి అవకారం చేస్తున్నాయి. పత్రికలో వింతలు, విశేషాలు, సంచలనాత్మకమైన వార్తలే చదివే ఈ విద్యార్థిని తెలుగుమీడియంలో డిగ్రీ పరీక్షల వల్ల అంతగా ఉపయోగం లేదన్న భావం ఉంది. పోస్టుగ్రాడ్యుయేట్ అయ్యాక ఉద్యోగం చేస్తూ చేతనైనంతమేరకు ప్రజలకు సేవ చేయాలన్న ధ్యేయం పట్టుకున్నది.

జి. పద్మవాణి, ఎం.ఇ.సి.ఇ. పూర్తి చేస్తున్నారు. స్వార్థపరరాజకీయాలంటే ఏవగింపు. విద్యా విధానం మారాలని, ఇంటరు నుండి వృత్తి విద్యల బోధన ఉండాలని, అన్నవస్త్ర పరిపాలన పనికిరాదని, దేశంకోసం ఏమి చేయాలో ఆ సమయం వచ్చినప్పుడు యోచిస్తానంటున్నారు. ఉద్యోగం చేస్తూ ఇంజనీరు కావాలనుకుంటున్న పద్మవాణికి పుస్తక పటనం, ఇండోరుగేమ్స్ ఇష్టమట.

బి.ఎస్.సి. పూర్తి చేసి, ఎం.ఎస్ సి, పి.హెచ్.డి. కూడా చేయాలనుకుంటున్న శ్రీమతి జి.పి. నాగలక్ష్మికి పత్రికలు చదవటంతోపాటు పెయింటింగు పట్ల ఆసక్తి ఉందట. దేశం గురించి పట్టించుకోని స్వార్థంతో నిండిపోయిన రాజకీయాలంటే ఈవిడకు కోపం. ఇన్ని అవస్థలు పడుతూ ప్రజలు తమ వోట్లు సద్వినియోగం చేయలేకపోవడం జరగడం పట్ల ఆమె బాధను వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ విద్య పూర్తి చేసుకుని అల్జీరియాలో ఉన్న భర్తవద్దకు త్వరలో వెళ్తానని చెప్పారు.

(నేటి యింటర్‌వ్యూలో పెద్ద బాలికల బొమ్మలు మరికొన్నింటితో రేపు ముగింపు)

[ఇంకా వుంది]

పిడుగు రామలింగయ్య.

శ్రీ వెంకటేష్ శ్రీ జయలక్ష్మి శ్రీ అనూరాధ శ్రీ శ్రీనివాస్ శ్రీ రాధారాణి శ్రీమతి జి.పి.నాగలక్ష్మి శ్రీ పద్మ

ఏలూరులో రేడియో వ్యాపారం

ఒక ఫోన్, ఒక టేపు రికార్డరు లేదా వో రేడియోకొనాలన్నా, వో టెలివిజన్ రంగుల డైనా సరే కొనాలనుకుంటే ఏలూరులో పవరుపేట స్టేషను గోడ్డుకు వెళ్లవలసిందే. అక్కడ వంద రూపాయల రేడియో నుండి వెయ్యి రూపాయల రేడియో వరకు దొరుకుతుంది. టేప్ రికార్డర్లు, కాసెట్లు, వాటి విడి భాగాలు, టెలివిజన్ సెట్లు, త్వరలో రంగుల టెలివిజన్లు కూడాలభించే ఈ విక్రయ కేంద్రంలో సుమారు 20 వరకు రేడియో, ఎలెక్ట్రికల్ షాపులు ఉన్నవి.

శ్రీ సి. హరి మల్లేశ్వరరావు.

అభివృద్ధి చెందిన రేడియో, ఎలక్ట్రానిక్ పరికరాల వ్యాపారానికి తగినంతగా సర్వీసు ఇంజనీర్లు, మెకానిక్‌ల సంఖ్య పెరగలేదు. అందుకే ఏలూరులోఒకఎలెక్ట్రానిక్ గ్రంథాల శైత్రబరిని ఎలక్ట్రానిక్స్‌లో శిక్షణ గరిపే ఒక సంస్థను నెలకొల్పడంద్వారా అధికసంఖ్యలో సాంకేతిక నిపుణులను తయారు చేయాలన్న యోచన ఉన్నదని ఇటీవలనే ఏర్పాటైన రేడియో, టి. వి. డీలర్సు అండ్ సర్వీసు ఇంజనీర్సు అసోసియేషన్, ఏలూరు అధ్యక్షులు శ్రీ జి.పి.ఆర్. మల్లేశ్వరరావు చెప్పారు.

అసలు ఏలూరులో రేడియో వ్యాపారం ఎలా ప్రారంభం అయిందో చెప్పడం కష్టమే. అయితే 1940 సంవత్సరాల కాలంలో అప్పటికే 'రేడియో డాక్టరు'గా ప్రసిద్ధిగాంచిన స్వర్గీయ కొత్తమామునయ్యన్న విదేశాలనుండి రేడియోలు తెప్పించి అమ్మడమేగాక, వాటి రిపేరుకూడా చేస్తుండేవారు. ఆ తర్వాత గోపాలకృష్ణ టాకీసు ఆపరేటర్ శ్రీ హనుమంతరావుకూడా రేడియోలు రిపేరు చేస్తుండేవారు. అయితే ఆ కాలంలో చాలా తక్కువమంది జమీందారులు, సంపన్నుల గృహాలలో మాత్రమే రేడియోలు ఉండేవి. కొంతకాలానికి శ్రీ కె.పి. రాజుగారు రేడియో కంపెనీ నెలకొల్పగా,బొంబాయిలో సౌండ్ ఇంజనీర్‌గా శిక్షణ పొందిన శ్రీ అప్పన్నగారు చేరారు. తర్వాత మడుపల్లివారు విదేశాలనుండి రేడియోలు తెప్పించి చౌకగా అమ్మేవారు. అయినా రేడియోల వ్యాపారం అంతగా అభివృద్ధి చెందలేదనే చెప్పాలి.

కమ్యూనిస్టు నాయకుల కుటుంబాల మనుగడ సాగడానికి ఆంధ్రా ఎలెక్ట్రికల్ హౌస్ లిమిటెడ్ అను సంస్థ ఆవిర్భవించింది. శ్రీ గుత్తా మాణిక్యాలరావు మేనేజింగ్ డైరెక్టరుగా, శ్రీయుతులు గారపాటి సత్యనారాయణ (మాజీ ఎం.ఎల్.ఎ) పాతునూరుకు చెందిన శ్రీ రామనాథం, తాడి అప్పలస్వామి, గారపాటి రామశాస్త్రి, ప్రముఖ సినీ నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు ప్రభృతులు డైరెక్టర్లుగా ఉన్న ఈ సంస్థ, ఏలూరు, విజయవాడ, తెనాలి, అనకాపల్లి, భీమవరం పట్టణాలలో శాఖలను నెలకొల్పింది.

ఈ సంస్థ చుట్టుప్రక్కల గ్రామాల్లోని రైతుల గృహాలు విద్యుద్దీకరణ చేయడమేగాక, వారికి రేడియోలు అమ్మడం ద్వారా ఈ రేడియో వ్యాపారాన్ని ఉధృతంగా విస్తృతం చేశారు. తర్వాత నాయకులు జైళ్లకు పోవడం, బహు యజమానత్వం కావడంతో ఈ సంస్థ తీవ్ర నష్టాలకు గురై మూతపడింది. ఆనాడు వోల్టేజి మీటర్లు చాలా తక్కువగా విదేశాలనుండి దిగుమతి అవుతూవుండేవి. ఆ సంస్థలో పని చేసిన శ్రీ రెడ్డి ఆ కాలంలో వేలితో ఉమ్మి తడి చేసి రేడియో సెట్‌ను ముట్టుకొని విద్యుత్ వోల్టేజి ఎంత ఉందో చెప్పగలిగేవారుట. అప్పుడే మద్రాసులో శిక్షణ పొందిన శ్రీ వి. సూర్యనారాయణ కూడా ఈ సంస్థలో చేరి చాలా కాలం పని చేశారు.

మిలటరీలో రేడియో ఇంజనీరుగా పనిచేసి



సుంకర భాస్కరరావు

వచ్చిన శ్రీ పానుగంటి పద్మనాభరావు 1963 ప్రాంతంలో ఇక్కడఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో 'కంపెనియన్' రేడియోల తయారీ ఫ్యాక్టరీ నెలకొల్పారు. ఆ కాలంలో విద్యుత్ రేడియోలకు మార్కెట్ తగినంతగా లేక ఆ సంస్థ మూత పడింది.

1965 ప్రాంతంలో విదేశాల నుండి ట్రాన్సిస్టరు రేడియోలు దిగుమతి కావడం, ఆ తర్వాత అవి మనదేశంలోనే తయారు కావడంతో రేడియో వ్యాపారానికి పూపిరి పోసినట్లు అయింది. అప్పటినుండి ఇప్పటి వరకు ట్రాన్సిస్టర్ల వ్యాపారం అవిచ్ఛిన్నంగా సాగుతూనే ఉన్నది. 1975 నుండి టేప్ రికార్డర్లు మార్కెట్‌లో ప్రవేశించినవి. 1981 నుండి టెలివిజన్ సెట్లు వచ్చినవి. ఇప్పుడు రంగుల టెలివిజన్ సెట్లు కూడా పవర్‌పేట స్టేషన్‌రోడ్డు వినతిలో చోటు చేసుకుంటున్నవి.

అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ఎలెక్ట్రానిక్స్ వ్యాపారంలో వేలాది రూపాయల పెట్టుబడులు అవసరం ఎంతైనాఉన్నది.

టెలివిజన్ సర్వీసింగ్‌కు అవసరమైన 'ఆసిలోస్కోప్' వంటి వేలాది రూపాయలు ఖరీదైన ఆధునిక సాధనాన్ని కొని సభ్యులకు దాని సేవలు అందచేయడం తెలివిగల వీరద విద్యార్థులకు స్కాలరు షిప్పులు ఇవ్వడం, డీలర్స్, డిస్ట్రిబ్యూటర్ల వివాదాలను పరిష్కరించడం, వ్యాపారంలో దెబ్బ తిన్న సభ్యుణ్ణి ఆదుకోవడం వగైరా అశయాలతోఏర్పాటైన రేడియో, టి.వి. డీలర్సు, అండ్ సర్వీసు ఇంజనీర్సు అసోసియేషన్‌లో ప్రస్తుతం 27 మంది సభ్యులు ఉన్నారు. ఈ సంఘాన్ని జిల్లా స్థాయిలో విస్తృతం చేసి, పశ్చిమ గోదావరి జిల్లా వాణిజ్య మండలుల సమాఖ్యకు అనుబంధం చేయాలని సంఘ కార్యదర్శి శ్రీ మంకర భాస్కరరావు, కోశాధికారి శ్రీ కె. భువనైకరావుల సహకారంతో సంఘ అధ్యక్షులు శ్రీ మల్లేశ్వరరావు చేస్తున్న కృషి అభినందించ తగ్గది.

మంత్రిప్రగడ శ్రీహరిరావు

బేబీ గాయిత్రి

పూర్వజన్మ సంస్కారవశమో అన్నట్టు బాల్యంలోనే సంగీత ప్రాడీమను ప్రదర్శించే అశేష ప్రజాదీకపు మన్ననల బొందిన బాలికాకారులలో బేబీగాయత్రిగా ప్రసిద్ధిగాంచిన శ్రీమతి గాయత్రి ఒకరు. ఆమె నరసరావుపేటలో యూటీనల త్యాగరాజ గానసభవారి వేదికపై తనవీణా వాద్య విన్యాసంప్రదర్శించి శ్రోతల హృదయాలను పులకింప చేసినది.

ప్రారంభంలో కచ్చేరి కొంచం మందకొడిగా వున్నా రానురాను వేగం పుంజుకొన్నది.

తొలుత'' శోభిల్లు సప్తస్వరా'' గానం చేసి అనంతరం 'బ్రోవభారమా' అనుకీర్తనను బహుధారాగంలోక్లుప్తంగాఅందించింది ''మురుగేలరా ఓ రాఘవా'' ఏ కీర్తన తరువాత''పూరి కల్యాణిలో'' దీక్షితుల్ కీర్తన వినిపించినది. ''పూరి కళ్యాణి''లో ఆమె చేసిన రాగాలాపన క్లుప్తంగాను, స్వరప్రస్తారం విపర్యంగాను మనోరంజకంగాను వుంది. అయితే''జగమేలే పరమాత్మ'' అను కీర్తనలో రాగమాధుర్యం నదీ తరంగల్లాగా ప్రతిపదంలోను పెల్లుబికి వచ్చినది.

అనంతరం సాగిన ''జైరంవీరాగ''ఆలాపన చాల శాస్త్రయుక్తంగాను, పాదుపుగాను సంగతి వైవిధ్యంతో నిండుల నలరించినది. 'సామ జవర గమన'ను ఆలాపించుటకున్నూ ''హిందోళరాగము''ను అనన్యంగా ఆలాపించి తన ప్రతిభా విశిష్టతను చాటినది. ''బ్రోచే వారెవరురా'' అను కీర్తనాలాపనలో చెప్పుకోదగిన విశేషములు లేనప్పటికీ శ్యామశాస్త్రి రచించిన ''మానస సంచరరే'' అనుకీర్తన మాత్రం ఆధ్యాత్మిక భావపరిప్లావితులన చేసినది. ''మధురా నగరిలో''మనోజ్ఞంగా వాదనం చేసి శ్రీకృష్ణుని బాల్యక్రీడలను మనసునకు గోచరింప చేసినది.

అప్పటికింటే అతి మధురంగా సాగిన కీర్తన ''భజగోవింద స్తోత్రం'' సాంప్రదాయకీర్తన గానం చేసిన అవతరం వేదాశీర్వచనమంత్రంతో వీణాకచ్చేరి ముగిసినది.

మృదంగంతో తంజావూరు సుబ్రహ్మణ్యం సహకరించారు.

(నరసరావు పేట విలేఖరి)

ఉత్తమ ఉపాధ్యాయిని సుసీలమ్మకు సన్మానం

ఆత్మకూరు, అక్టోబరు 20: జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు పొందిన శ్రీమతి సుశీలమ్మకు ఆత్మకూరు బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం చందన తాంబూలాలతో, పట్టువస్త్రములతో సునంగా సత్కరించారు.

సభకు ముప్పిన్ మేజర్ స్పెట్ శ్రీ ఈశ్వరప్ప అధ్యక్షత వహించారు.

శ్రీమతి సుసీలమ్మ కృతజ్ఞత తెలిపారు. విసిస్టెంట్ హెడ్మాస్టర్ ఎన్.బి.వి. రమణ ప్రభృతులు మాట్లాడారు. శ్రీమతి సరళ సుశీల వందన సమర్పణ చేశారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు

జనాభా గణన విశిష్టమయిన సేవ చేసినందుకు దేవరకొండ పంచాయితీ సమితిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీ సత్తయ్యకు జిల్లా కలెక్టరు రజతసతకాల బహూకరించారు.

శ్రీ టి. సత్తయ్యకు 1961, 1971 లలో కూడా జనాభా గణనలో విశిష్ట సేవ చేసినందుకు ప్రభుత్వం రజత సతకాలు, ప్రశంసా పత్రములు యిచ్చి గౌరవించింది.

ఉత్తమ గ్రామపంచాయితీల ఎన్నిక

ఆలూరు, అక్టోబరు 20: కర్నూలు జిల్లా ఆలూరు తాలూకాలోని హాలేబీడు గ్రామ పంచాయతి ఉత్తమ గ్రామ పంచాయతిగా ఎంపికయినట్లు సమితి విస్తరణాధికారి శ్రీ ఎస్. శివయ్య ప్రకటించారు. ఈ గ్రామ పంచాయతి నూటికి నూరు శాతం పన్నులు వసూలు చేసినట్లు ఆయన తెలిపారు.

ఆదోని డివిజన్‌లోని కౌతాళం, అగసనూరు, దేవరకొండ గ్రామాలు కూడా ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎన్నికైనట్లు ఆయన చెప్పారు.



స్టాకిస్టులు : బారక్ ఏజెన్సీస్, 7—2—401. అశోక్‌నగర్ (మేషన్‌స్కూలు ఎదురు) సికింద్రాబాద్, ఫోన్: 76593 * మాదవి సేల్స్ కార్పొరేషన్ కొత్తపేట మెయిన్‌రోడ్, విజయవాడ. ఫోన్ : 77961.

మీ మేధస్సు పరీక్షించుకోండి
Rs. 25,000 Main Prize :
పాలు చేసే బహుమతులు గెలవండి.

ప్రధాన బహుమతి : రు. 2,500 లేదా అవ.
రెండవ బహుమతి : టేప్ రికార్డర్ లేదా రు. 1000 నగదు
కన్సోలేషన్ బహుమతులు: (1) ఏవన్ మిక్సర్—గ్రైండర్, రు.240 తగ్గింపు ధరకు (2) ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ కేవలం రు.165 కే. ఇది 'చైన్—లింక్'అమ్మకాల ప్రోత్సాహ పథకం. మా ఏ వన్ మిక్సర్—గ్రైండర్‌ని ప్రజాదరణ పొందేట్టు చేసేందుకు ఇది తలపెట్టాం.

మీరు చేయవలసింది :
క్రింద యిచ్చిన మూడువరసలలో మేము 9 నుంచి 17 వరకు ఉన్న అంకెలను, ఎటు నైనుంచి కూడినా 39 వచ్చే విధంగా ఉపయోగించాము.

ఉదాహరణకు :

పది	పదిహేను	పద్నాలుగు	తొమ్మిది
పదిహేడు	పదమూడు	పన్నెండు	పదకొండు

పదహారు. ఇదేవిధంగా మీరు 10నుంచి 18 వరకు అంకెలను ఎట: నుంచికూడినా 42వచ్చే విధంగామూడువరసలలోఉపయోగించండి. ఒకఅంకెనుఒకసారిమాత్రమేఉపయోగించాలి

నిబంధనలు : ఒక కుటుంబం నుంచి ఒకే ఒక ఎంట్రీ స్వీకరిస్తారు. ఎంట్రీ తెల్లకాగితంమీద, లేదా పోస్టు కార్డు మీద వ్రాసిపంపవచ్చు. వచ్చిన వారి స్కారు మాత్రాలకు బహుమతులు ఇస్తారు. ఫలితాలు తెలియగానే విజేతలకుతెలియబరుస్తాం. యాజమాన్యం వారి నిర్ణయం తుది నిర్ణయం.
మీఎంట్రీని15 రోజుల్లోగా పంపండి
మీ చిరునామా ఇంగ్లీషు లేదా హిందీలో మాత్రమే వ్రాయండి.

AVON ELECTRONICS
WZ 173/1A, Shadi Pur
Near D.D.A. Colony, New Delhi-110008

"మమ్మీ, ఈ దురద, మంటను ఎలాగైనా ఆపవూ."



అమెరికా, పాకిస్తాన్ సైనిక సహకారం
నైరుతి ఆసియాకు ప్రమాదం

న్యూఢిల్లీ, అక్టోబరు 20:

పాకిస్తాన్‌ల మధ్య సైనిక సహకారం నైరుతి ఆసియా ప్రాంత భద్రతకు అత్యంత ప్రమాదకరమైందని రష్యా సాయుధ బలాల పత్రిక "రెడ్‌స్టార్" హెచ్చరించింది.

పాకిస్తాన్‌కు మొదట ఎఫ్-16 విమానాన్ని అందచేయడంపై వ్యాఖ్యానిస్తూ, పాకిస్తాన్ సైన్యం 4 56 000 కు పెరిగిందని గత ఏడాది 30 వేల మందిని కొత్తగా సైన్యంలో చేర్చుకుని రెండు ఇన్‌ఫేంట్రీ డివిజన్‌లను ఒక ఆర్మర్డ్ డివిజన్‌ను కొత్తగా ఏర్పాటు చేశారని వాటికి కొత్తగా దిగుమతి అయిన ఆధునిక అయుధాలు సమకూర్చారని, పాక్ నౌకా బలానికి ఆధునిక బలం తోడైనదనీ పత్రిక వివరించింది.

భారత దేశం సరిహద్దులలో పాకిస్తాన్ పెద్ద ఎత్తున సైన్యాన్ని మోహరించినదని ఉదహరించింది. 20 వేల భారీ మధ్య తరహా క్షిపణులను గురిపెట్టి ఉంచారని ఈ పత్రిక వ్యాఖ్యాత శ్రీ విక్టర్ బెలోగ్రి దోవ్ అన్నారు.

భారత్ సరిహద్దున విమానాశ్రయాలను, వైమానిక సౌకర్యాలను ఏర్పాటు చేసిందని, అక్కడి అమెరికా సరఫరా చేసిన ఆధునిక అయుధాలు చేరుతోందని పేర్కొన్నారు.

ఎఫ్-16 విమానాలు పొడుగు కాలంలో ఏ క్షణంలో ప్రాంతాలను దెబ్బతీయగలదని, అణ్వాయుధాలను మోసుకుపోగలదని అయన అన్నారు

సత్‌భుట్టో ఆరోగ్యం: భారత రాయబారి పరామర్శ

ఇస్లామాబాద్, అక్టోబరు 20:

అనారోగ్యంతో బాధపడుతున్న పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి బేనజీర్ భుట్టోను ఇక్కడి భారత రాయబారి శ్రీ డి. శర్మ కరాచీలోని ఆమె స్వగృహంలో కలవనున్నారు.

శ్రీ శర్మ ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమె త్వరగా కోలుకోవాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు. శ్రీ శర్మ ఇక్కడి గవర్నరు సేవా గడిపారు

గత ఆగస్టులో ఆమె ఇస్లామాబాద్‌లో చేరినప్పుడు కూడా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఆమెకు శుభాకాంక్షలు పంపారు. శ్రీమతి భుట్టో ఊపిరితిత్తుల కేన్సర్ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది.

విదేశాలలో చికిత్స చేయించుకోడానికి అనుమతించమని ఆమె పాక్ ప్రభుత్వాన్ని కోరగా అలాంటి అవసరం ఉందో లేదో నిర్ణయించేందుకు ఒక వైద్య బృందం ఏడుగురు హాజరు కమ్మని ఆమెను ప్రభుత్వం కోరింది. ఇది ఇలా ఉండగా అనుమతి ఇవ్వడంలో జాప్యం జరుగుతున్నందున ఆమె సీనియర్ నేతలు, తదితర మాజీ హక్కుల సంస్థలను ఈ విషయం పరిశీలించవలసిందిగా సరిహద్దు రాష్ట్ర ప్రభుత్వాలు కోరింది.

శ్రీలంక అధ్యక్ష పదవికి పోలింగ్

కొలంబో అక్టోబరు 20:

దేశానికి ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంటును ఎన్నుకునేందుకు 87 లక్షల మంది వోటర్లు నేడు తమ వోటు హక్కు వినియోగించుకున్నారు వారిలో 26 శాతం కంటే తక్కువగా వోటు హక్కు పొందిన వారు

ఎనుత అధ్యక్షులు శ్రీ జయవర్దనే రెండవసారిగా మితవాద ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నారు. అయనకు ప్రధాన ప్రత్యర్థులు ఎస్సారి ప్రేమదాసా, శ్రీ హెర్ కొలెరెడువా అయిన ప్రధాని ఎత్తుగడ అయనకు వారు ఓటర్ల మద్దతు పున్నది. బదేలు గా ప్రేమదాసా రాజకీయాలలో అనుభవం పున్నది.

జయవర్దనే బహిరంగ ఆర్థిక వ్యవస్థ విధానాలకు కట్టుబడి వుండటానికి ప్రతిపక్షాలు నిరంతరం ఆరోపణలు చేయడం వల్ల ఆయన మనోధైర్యం పెట్టుకుని ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన ఓడిపోతే ఆర్థిక విధానాలు మారుతాయి అనే భయం ప్రజలలో నెలకొంది. ఆయన ఓడిపోతే ఆర్థిక సహాయం ఆగిపోతుందని ప్రజలు భయపడ్డారు. ఆయన గెలిచి తన పదవిని నిలుపుకున్నారు. ఆయన ఓడిపోతే ఆర్థిక సహాయం ఆగిపోతుందని ప్రజలు భయపడ్డారు. ఆయన గెలిచి తన పదవిని నిలుపుకున్నారు.

గత ఆగస్టులో ఆమె ఇస్లామాబాద్‌లో చేరినప్పుడు కూడా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఆమెకు శుభాకాంక్షలు పంపారు. శ్రీమతి భుట్టో ఊపిరితిత్తుల కేన్సర్ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది.

విదేశాలలో చికిత్స చేయించుకోడానికి అనుమతించమని ఆమె పాక్ ప్రభుత్వాన్ని కోరగా అలాంటి అవసరం ఉందో లేదో నిర్ణయించేందుకు ఒక వైద్య బృందం ఏడుగురు హాజరు కమ్మని ఆమెను ప్రభుత్వం కోరింది. ఇది ఇలా ఉండగా అనుమతి ఇవ్వడంలో జాప్యం జరుగుతున్నందున ఆమె సీనియర్ నేతలు, తదితర మాజీ హక్కుల సంస్థలను ఈ విషయం పరిశీలించవలసిందిగా సరిహద్దు రాష్ట్ర ప్రభుత్వాలు కోరింది.

సోవ్కర్ ఫిర్యాదుపై, జక్కర్ హామీ

న్యూఢిల్లీ అక్టోబరు 20

శ్రీ కేసరి సభ్యుడు శ్రీ కల్పనాథ్ సోవ్కర్ అందజేసిన ఫిర్యాదు ఆధారంగా దేశీయాంగశాఖనుంచి వివరాలు కోరామని సభాపతి శ్రీ బలరాంజక్కర్ సభవారికి హామీ ఇచ్చారు. శ్రీ సోవ్కర్ కరీంనగర్ (ఎం) అధ్యక్షుడిగా "ఎస్" అనే ఎన్నికై ఇటీవలే సంజయ్ గాంధీ మంచిలో చేరారు. పలువురు సభ్యులు శ్రీ సోవ్కర్‌ను సమర్థిస్తూ ఆయనను ప్రజలు ఎన్నుకున్నారని కోరారు.

అనంతరం సోవ్కర్‌పై పోలీసులు దౌర్జన్యం జరుపలేదని సభాపతి అన్నారు. వివరాలను రంగనాథరావు వద్దని కోరారు. తమ దృష్టిలో సభ్యులందరూ సమానమేనన్నారు

సభ్యుని విషయంలో ఏదయినా జరిగి వుంటే ఆయన సభానిబంధన 377 క్రింద ప్రత్యేక ప్రస్తావన చేయవచ్చు నన్నారు.

సభ్యుడు ఏ పార్టీకి లేదా గ్రూపుకు చెందిన వారనేది తమకు అవసరం లేదని శ్రీ జక్కర్ స్పష్టం చేశారు.

ఎన్నికల సమయం సందర్భంగా శ్రీ సోవ్కర్ ఒక క్రతువు ప్రకటన చదవసాగారు ఆయన చదివేది రికార్డులో చేర్చవద్దని, తమ అనుమతి లేకుండా చదువుతున్నారని సభాపతి అన్నారు. శ్రీ సోవ్కర్‌ను చదవనివ్వాలని శ్రీ దండావతే తదితర ప్రతిపక్ష సభ్యులు మాచించారు.

రైల్వే భూముల దురాక్రమణలు: మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 20:

రైల్వే భూముల ఆక్రమణ కేసులు 83 500 దాకా ఉన్నాయని శ్రీ కల్యాణ రాయ్‌కి ఇచ్చిన వ్రాతపూర్వక సమాధానంలో రైల్వేశాఖ సహమంత్రి శ్రీ మణి భాయ్ రాజ్యసభలో తెలియచేశారు.

1981-82 లో దాదాపు 7500 దురాక్రమణలను తొలగించగా, కొత్త దురాక్రమణలు 1100 జరుగుతున్నాయని చెప్పారు. సుమారు 60,000 కి.మీ. పొడవునగల రైలు మార్గం వెంట రైల్వేభూమి ఉన్నదని, దాని చుట్టూ కంచెలాంటి ఏదీ లేదనీ, పైగా దురాక్రమణల బహిరంగంగా జరుగుతుగనుక వాటిని అరికట్టడం కూడా సర్వదా సాధ్యంకాదన్నారు.

టీచర్ల బదిలీలపై, గుత్తిలో ఆందోళన

గుత్తి, అక్టోబరు 20:

అనంతపురం జిల్లా సమితులలో టీచర్ల అక్రమ బదిలీలను నిరసిస్తూ శనివారం డి.ఇ.ఓ. కార్యాలయం ఎదుట ధర్నా చేసిన జిల్లాకమిటీ వాటిని రద్దుచేయాలని డిమాండు చేసింది.

ఈ విషయమై ఆ టీచర్ల మీద ముందు ముందు చర్య తీసుకోవడానికి వీలుగా వద్దని డి.డి.ఓ. లకు, తదితర అధికారులకు ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ గుత్తి బ్రాంచి అధ్యక్షుడు శ్రీ బత్తుల వెంకట రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు

1981 జులైలో టీచర్ల బదిలీలను సవరిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులకు విరుద్ధంగా అనంతపురం జిల్లా సమితులలో టీచర్లను పెద్దఎత్తున బదిలీలు చేశారు. ఈ బదిలీలకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లాశాఖ ఆందోళనకు పూనుకుంటోంది. దానిపై ప్రభుత్వం కలెక్టరును డి.ఇ.ఓ. ను ఈ విషయం పరిశీలించి అక్రమాలేవైనా జరిగితే మాత్రం కఠినంగా వ్యవహరించమని ఆదేశించింది.

తాడిపత్రి, గుత్తి, తాడిపత్రి, హిందూపూర్, కదిరిదేవర, కల్యాణదుర్గం, రాయదుర్గం, పెనుగొండ, పుట్టపర్తి, చెన్నేకొత్తపల్లి తదితర సమితులలో అక్రమ బదిలీలు పెద్దఎత్తున జరిగినట్లు తమకు తెలుసు.

సభలు - సమావేశాలు

పోలీసుల స్మారక దినోత్సవం సందర్భంగా గోషామహల్ స్టేడియంలో ఉదయం 7 గంటకు పరేడ్ జరుగుతుంది. పోలీసు డైరెక్టరీ జనరల్ గౌరవవందనం స్వీకరిస్తారు

హోంమంత్రి శ్రీ కె. రోశయ్య జూబ్లీహాలులో ఉ॥ 9-30 గంటలకు "ప్రజలకు పోలీసుల సేవలు" అనే అంశంపై జరిగే సదస్సును ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి తపాలబిళ్ళను ఆవిష్కరిస్తారు.

★ ★ ★

సా॥ 5-30 గంటలకు కాంచన్‌బాగ్‌లోని కేంద్రీయ విద్యాలయ వార్షికోత్సవం జరుగుతుంది. డి.ఆర్.డి.ఎల్. డైరెక్టర్ డా॥ అబ్దుల్ కలామ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. డి.ఎ.ఆర్.ఎల్. డైరెక్టరు డా. పి. రామారావు అధ్యక్షత వహిస్తారు

★ ★ ★

కార్నాకాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రజల గ్రంథాలయ వార్షికోత్సవం సంధ్యలో సా॥ 3 గంటకు కళాప్రపూర్ణ విద్యారత్న శ్రీ పిడిదేవోలు వెంకటరావు సభాధ్యక్షతన జరుగుతుంది. సాహితీ అకాడెమీ కార్యదర్శి శ్రీ ఇరిపిలిటి కృష్ణమూర్తి, శ్రీ ఎం. కృష్ణమూర్తి ప్రసంగిస్తారు.

అక్కరకురాని చుట్టంగా మారిన
ఆసియా క్రీడోత్సవాల ప్రత్యేక హోటళ్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 20:

ఆసియా క్రీడోత్సవాలకు గాను సంజూరాయిన రెండు హోటళ్ళ నిర్మాణం సకాలంలో ముగియక . అతిథులకు గదులు కలిందవని తెలియజేసిన క్రీడా శాఖమంత్రి శ్రీ జూటా సింగ్‌ను రాజ్యసభలో పాలక, ప్రతిపక్ష సభ్యులు కడిగి పారేశారు.

శ్రీమతి ఏక్తా హోటళ్లు ముఖ్య క్రీడల్లో పాల్గొనే సభ్యులకు సమాధానమిస్తూ ఈ రెండు హోటళ్ళ యాజమాన్యం వారి మితి సంఖ్యలో గదులను తమ ఖర్చుపై ఇతర హోటళ్ళలో కేటాయించు చేయిస్తామని కమిటీకి హామీ ఇచ్చినట్లు తెలియజేశారు ఈ ఆరోపణ కమిటీకి శ్రీ సింగు చైర్మన్.

ఈ హోటళ్ళ యాజమాన్యంపై చర్య తీసుకోవాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు. అంతా ఒకేసారి ప్రశ్నలు సూచించడం కొందరు తాటికి బూరిజం సంస్థ స్వాధీనం పరచుకోవాలని కోరారు. హోటళ్ళ పేర్లను వెల్లడి చేయవలసిందిగా పరిశీలించగా వారి తాత్కాలిక చైర్మన్ శ్రీ కన్హయ్యలాల్ యాదవ్ 10 హోటళ్ళలో రెండింటి పేరు చెప్పారు. అనంతరమే సభ్యులు ప్రశ్న వేయవలసి వచ్చిందని, కనుక మంత్రి సభవారికి పేర్లు చెప్పాలని అన్నారు.

మంత్రి తమకు పేరు తెలియవలసి అయితే ఒకటి విండ్సర్ ప్లేస్ వద్ద మరొకటి బారాఖంబా రోడుపైన ఉన్నట్లు చెప్పారు.

శ్రీయుతులు పాలీవాల్లిక్, మధుర్, పిలూమోదీ, జగదీశప్రసాద్, సురేశ్ అల్మాడి ఎర్. కె. అడవాని తదితరులు ప్రశ్నలు సంధించారు. శ్రీ యాదవ్ సమాధానాలు కొనసాగించారు.

భద్రతా మండలికి పాకిస్తాన్ ఎన్నిక

ఐక్యరాజ్యసమితి అక్టోబరు 20:

భద్రతా మండలిలో ఆసియా గ్రూప్‌లో పాకిస్తాన్ ఒక సీటు గెలుచుకున్నది. 1983 జనవరి 1 నుంచి రెండేళ్ళపాటు సభ్యత్వం పొందుతుంది. సర్వప్రతినిధి సభలో జరిగిన వోటింగులో 153 వోటు పోలయినవాటిలో 127 పాకిస్తాన్‌కే దక్కాయి జనవరి నెలలో పర్మనెంట్ స్థానాలకు మరో నలుగురు దేశాలు ఎన్నికైనాయి అని జి.ఎ.వ్యే నికరాగ్వా, బెల్జియం, నెదర్లాండ్స్ మొదటి బాలెట్‌లోనే ఈ బాలేక్కు 138 పాకిస్తాన్‌కు 127 వోటు వచ్చాయి. 2/3 వంతు మెజారిటీ లభించింది. మూడవ బాలెట్‌లో నికరాగ్వా గెలిచింది అమెరికా మద్దతుగల డొమినికన్ రిపబ్లిక్ వోడిపోయింది.

ఆసియా గ్రూప్‌లో పాకిస్తాన్ మాత్రమే పోటీ చేసింది. శ్రీ లంక ఉప సంహరించుకున్నది. మండలికి పాకిస్తాన్ ఎన్నికవడం ఇది నాలుగవసారి. ఇదివరలో మూడుసార్లు పదవి పైన్నప్పుడు పైన్నప్పుడు తాత్కాలికంగా వోటయింది.

1983 ఆగస్టుకు జోర్డాన్ సభ్యత్వం ముగుస్తుంది, అప్పుడు భారత్ పోటీ చేస్తుంది. బహుశః మరెవరూ పోటీకి పోకపోవచ్చు.

పాకిస్తాన్ రాయబారి శ్రీ షంషాద్ ఎన్నిక అంతరం మాట్లాడుతూ తమ విజయం దక్షిణాసియా రాజ్యాల మధ్య పెరుగుతున్న సహకారానికి నిదర్శనమన్నారు.

అనంతపురం జిల్లాలో ప్రపంచ బాంకు బృందం పర్యటన

అనంతపురం అక్టోబరు 20

అనంతపురం జిల్లాలో ద్వితీయ భారత జనాభా పథకం ప్రగతిని మదింపు చేసేందుకు శ్రీ హుకాజోస్ నాయకత్వంలో ప్రపంచ బాంకు బృందం ఇటీవల జిల్లాలో పర్యటించింది.

కటుంబ సంక్షేమ కార్యక్రమం, ఆరోగ్య పరిరక్షణకోసం రాష్ట్రంలోని అనంతపురం, తూరు, కడపజిల్లాలలో 23 కోట్ల 92 లక్షల రూపాయలు ఈ ప్రాజెక్టుక్రింద అందచేసినట్లు శ్రీ జోస్ అనంతపురంలో పాత్రికేయులకు చెప్పారు. శ్రీ పి. వాల్కార్, శ్రీ ఎల్. వాలెరి ఈ బృందంలో వున్నారు.

డా॥ డి.కె. ఎస్. పెద్దకాపు అదనపు డైరెక్టరు డా॥ పి. హృషీకేశ్, అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ కె. ఎస్. కొండలరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా॥ పి. లక్ష్మీ వరప్రసాదిత్. జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥ శ్రీరాములు ఈ బృందం వెంట వున్నారు. (వి)

తపోవన నగర్ కాలనీ తెలుగుదేశం కార్యవర్గం

అనంతపురం, అక్టోబరు 20

తపోవననగర్ కాలనీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇటీవల సమావేశమై ఈ క్రిందివారిని కార్యవర్గానికి ఎన్నుకోగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు—శ్రీ కె. రామాంజనేయులు ఉపాధ్యక్షుడు - శ్రీ ఎస్. రాజేంద్రప్రసాద్, కార్యదర్శి - శ్రీ సి. ఎస్. సత్యనారాయణరావు, కోశాధికారి-శ్రీ కాల్వపెంకట్రామయ్య, సభ్యులు సర్వశ్రీ సుబ్బరాయుడు, శ్రీమతి ఈశ్వరమ్మ, అదిరాజు, సుబ్బరత్నం. వరికుక్కల సభ్యులు-సర్వశ్రీ ఉదయకుమార్, రాజన్న, హరివంశ్‌ప్రసాద్, ఇమ్రాన్ సాహెబ్ (వి)

మంత్రాలయం శ్రీ రామచంద్ర పైభవం - శాంతి

అత్యద్భుతంగా అల్లుకున్న-సుదర్శన్-70, పట్నంవచ్చిన పతివ్రతలు - అంజలి విక్రాంతి

పూలపల్లకి—సుదర్శన్ 35 రాజేశ్వర్ అమరావతి 70,

ఈవిధిగ ఏనిశలో — పాన్‌డైజ్

పరకట్టం సంధ్య 35

జగన్మోహిని — ప్రకాష్, ప్రకాష్

ప్రేమకు పాదాభిషేకం - దీపకి

శ్రీ కృష్ణార్జునుల యుద్ధం - శ్రీవిజయ 35

కలియుగ పతివ్రతలు - గోకుల్

పురందరదాసు - వెంకటేశ్

ఎవడిది సొమ్ము — కిమురి

అమావాస్య చంద్రుడు - మనోహర్

హిందీ:

పర్‌వరిహార్ - లవకోక్

చుప్‌కే చుప్‌కే - అనంద్

యూనీ తెలెంగ్ ఇన్ పారిస్ — ప్రభాత్ 35

హీరా మోతి - నవరంగ్

అవరాధి కౌన్ - ప్రభాత్

ఓలీ అవ్వాప్రభ్ నవాయి - మినిపాలస్

జవాకీ ధూరీ - లిబరి

ఎతాదాదా - నటరాజ్

జస్‌గిరి మే మంగిరీ - ప్రభాత్ 70

దిరీ ఆకర్షణ్ హై - మహేశ్వర్ 70

జబ్ ప్యార్‌కిసీసే హోతా హై-జయదీప్

సన్‌సజన్ - నవ్య

జకార్ - సంతోష్

తేరే మేరే సప్నే - రాజా టాకీస్

కిరణ్ - [illegible]

జరూర్ - రజిత్

జహాన్ మీహీలో

పియూసన్ జాలా - పర్‌హిమ్

అసియా క్రీడా గ్రామానికి ఖర్చు: బూటాసింగ్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 20:

ఆసియా క్రీడా గ్రామానికి కావలసిన కిచ్చీలు, బిల్డింగ్‌లు వాటిని కొనడానికి రు. 3.41 కోట్లు ఖర్చు అయిందని క్రీడల మంత్రి శ్రీ బూటాసింగ్ రాజ్యసభకు తెలియ చేశారు. ఇది గాక లోపలి భాగాలు అలంకరణకు నర్సిదర్ డిజైన్ కు రు. 10 27 లక్షలు ఖర్చు అయిందని చెప్పారు.

అదెట్లకు యూనిఫారాలను జపాన్ సప్లయి చేయలేదని శ్రీ కాలీదాస్ దిల్లా త్రక్కకు సమాధానంగా తెలియచేశారు. అయితే ఒక జపాన్ కంపెనీ క్రీడాపరికరాల కిట్లను పంపగా వాటిని స్వీకరించామని అయన అన్నారు. క్రీడాకారులు వాడేందుకు కొన్ని స్పోర్ట్స్ సామగ్రులు తయారు చేసేవారు కొన్ని సామగ్రులు పంపారన్నారు.

ఆసియా క్రీడలలో పాల్గొనడానికివచ్చే వారిలో కొందరు ఆహారం, వసతి, కిట్లకు రు. 5500 వంతున చెల్లించలేని వారు ఎవరైనా ఉంటే ఆలాంటి చిక్కులు పరిష్కరించేందుకు భారత్ ఒలింపిక్ క్రీడా సంఘం కొన్ని సూచనలు చేసింది. అవి పరిశీలనలో ఉన్నాయని అయన చెప్పారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, అక్టోబరు 20:

హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు ఈవిధంగా వున్నాయి:

బియ్యం :	
మసూరి పాతది	రు. 330.00
సాంబారు పాతది	రు. 315.00
హంస పాతది	రు. 265.00
హంస కొత్తది	రు. 250.00
కొప్పుల తెల్లది	రు. 215.00
వద్దది	రు. 160.00
మొక్క జొన్న	
తెల్లది	రు. 135.00
రాగులు	రు. 120.00
సజ్జలు	రు. 110.00
శనగలు	రు. 280.00
పెసలు	రు. 280.00
ఉలవలు	రు. 210.00
గోధుమలు బిస్కి	రు. 310.00
కర్రపప్పు	రు. 300.00
పేరుపెసర(క్రొత్తది)	రు. 220.00
అముదాలు	రు 315.00
నువ్వులు	రు. 615.00
మిర్చి మేలిరకం	రు. 940.00
దొడ్డుది	రు. 730.00
వనువు కొమ్ములు	
పొడుగువి	రు. 400.00
పొట్టివి	రు. 550.00
ఉల్లిపాయలు	రు. 80.00
దనియాలు	రు. 560.00
చింతపండు	రు. 800.00
బెల్లం	
ఆవకాయకు రకం	రు. 260.00
విశాఖపట్నం రకం	రు. 145.00

10 కిలోల పూరగాయల ధరలు:

వంకాయలు	రు. 17.00
బెండకాయలు	రు. 10.00
పంకాయలు	రు. 15.00
పచ్చిమిర్చి	రు. 7.00
హిస్సాంగంజి—	
బంగాళాదుంపలు	రు. 15.00
టమాటాలు	రు. 13.00
బెండకాయలు	రు. 12.00
పంకాయలు	రు. 10.00
పచ్చిమిర్చి	రు. 9.00
మీరాలం మండి :	
బంగాళాదుంపలు	రు. 14.00
టమాటాలు	రు. 14.00
బెండకాయలు	రు. 13.00
పంకాయలు	రు. 14.00
పచ్చిమిర్చి	రు. 9.00

పళ్ళమార్కెట్‌లో ధరలు :

పచ్చఅరటిపళ్ళు డజన్	రు. 28.00
మోసంబి 100	రు. 40.00
ఆపిరి 100	
రాయలీ డెలిషస్	రు. 190.00
రాయల్ సిమ్లా	రు. 110.00
గోల్డన్ సిమ్లా	రు. 90.00
దాక్షి కె.డి.అనార్ పాహి	రు. 5.00

వెండి, బంగారు ధరలు

బొంబాయి, అక్టోబర్ 20:

వెండి ప్రారంభధర	రు. 2655.00
ముగింపు ధర	రు. 2660.00
పండుగ బంగారం	రు. 1750.00
ముగింపు ధర	రు. 1750.00
22 కారట్ల బంగారం	రు. 1604.00
ముగింపు ధర	రు. 1604.00

హైదరాబాదు, అక్టోబర్ 20:

హైదరాబాదు సమీపంలోని జీడిమెట్లలో గల ప్రింటింగ్, డైయింగ్, వీవింగ్ కర్మాగారాన్ని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ ఎ. గోవర్ధనరెడ్డి ఆదివారం సందర్శించారు

